



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 17 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 7 అక్టోబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# పరిశుభ్రత అందరి బాధ్యత




- మీరూ సిందూర్ వీరుల్లాంటివారే
- దేశాన్ని శుభ్రపరుస్తున్న దేశభక్తులు మీరు
- స్వచ్ఛ విజేతలకు పాదాభివందనాలు
- స్వచ్ఛాంధ్ర సాకారంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
- ఇక ఏటా స్వచ్ఛ అవార్డులు
- సంజీవని ద్వారా కుటుంబానికి కోటి బీమా
- అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు వెల్లడి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

స్వచ్ఛాం ధ్ర అవార్డులకు ఎంపికైన విజేతలంతా ఆపరేషన్ సింధూర్ వీరుల్లా కనిపిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశాన్ని శుభ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికులంతా దేశభక్తులేనని స్పషటం చేశారు. స్వచ్ఛాంధ్ర సాధ్యం కాకుండా స్వర్ణాంధ్ర సాధన వీలు కాదని వ్యాఖ్యానించారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జై స్వచ్ఛ సేవక్....అంటూ నినదిస్తూ..సభలోని వారందరితో జై కొట్టించారు. “ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనికవీరులు ఉగ్రవాదులను ఏరివేశారు. ఆరోగ్యాన్ని పణం పెట్టి పనిచేసే పారిశుధ్య కార్మికులు కూడా అలాంటి వీరులే. స్వచ్ఛ కార్మికులందరికీ ఈ వేదికనుంచి పాదాభివందనం చేస్తున్నాను. మహాత్ముడు స్వచ్ఛతను దైవత్వంతో పోల్చారు. మన ప్రాంతాలు, పరిసరాలు ఇంత స్వచ్ఛంగా ఉన్నాయంటే అందుకు పారిశుధ్య కార్మికులే కారణం. వారు లేకపోతే స్వచ్ఛ ఉద్యమమే లేదు. సూర్యుడు ప్రతిరోజు కాస్త అటు ఇటుగా అయినా ఉదయిస్తాడేమోగానీ, తెల్లవారుజాము 4 గంటలకల్లా వీరు పని మొదలుపెడతారు. వారి రుణం తీర్చుకోలేం” అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక ఏటా స్వచ్ఛ అవార్డులను ప్రదానం చేస్తామని తెలిపారు. మన స్వచ్ఛ సంకల్పానికి మెచ్చి కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు ఇస్తోందని, ఈ ఏడాది ఏపీకి 5 అవార్డులు దక్కాయన్నారు. విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్‌విశాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్లు - మిగతా2లో




# బిహార్ దంగల్ షురూ

- అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- తొలి విడతలో 121 స్థానాల ఎన్నికలకు అక్టోబర్ 10న నోటిఫికేషన్
- రెండు దశల్లో ఎన్నికలు.. నవంబరు 6, 11 తేదీల్లో పోలింగ్
- 14న ఓట్ల లెక్కింపు, ఫలితాలు.. సీట్లు 243.. మొత్తం ఓటర్లు 7.43 కోట్లు
- అక్టోబరు నెలాఖరులో జరిగే ఛత్ పూజ ఉత్సవాల తర్వాత ఎన్నికలు జరపాలని రాజకీయ పార్టీలు కోరడంతో అందుకు అనుగుణంగా తేదీలను నిర్ణయించాం

5లో



## కల్తీ దగ్గు మందుతో మరణాలు

- 3 రాష్ట్రాలకు 'ఎన్‌హెచ్‌ఆర్‌సీ' నోటీసులు
- మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ
- కల్తీ మందుల విక్రయాలను వెంటనే నిషేధించాలి
- రెండు వారాల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలి

5లో



## శత్రు సబ్‌మెరైన్లను పసిగట్టే ఆండ్రోత్

- విశాఖ తీరంలో జలప్రవేశం
- 'ఆండ్రోత్' చేరికతో భారత నౌకాదళం శక్తి, సామర్థ్యాలు మరింత పెరుగుతాయి
- భారత నేవీలో చేరిన రెండో యాంటీ సబ్‌మెరైన్ వాటర్‌ఫేర్‌షాలో వాటర్‌క్రాఫ్ట్‌గా ఆండ్రోత్ నిలిచింది

## సీజేఐపై బూటు విసరబోయిన లాయర్!

- సుప్రీం కోర్టు హాల్లో దిగ్భ్రాంతికర ఘటన.. మధ్యలోనే అడ్డుకున్న భద్రతా సిబ్బంది
- సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ నిందితుడు రాకేశ్ కిశోర్ నినాదాలు
- విష్ణుమూర్తి విగ్రహం కేసులో జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యలపై నిరసన.. లాయర్‌ను అదుపులోకి తీసుకొన్న పోలీసులు
- దాడియత్నంపై చలించని జస్టిస్ గవాయ్.. విచారణలు కొనసాగించిన జడ్జిలు.. నిందితుడిపై కేసుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- 3 గంటల తర్వాత నిందితుడి విడుదల.. బార్ కౌన్సిల్ సభ్యత్వం తాత్కాలికంగా రద్దు..

5లో





## జిల్లాల పర్యటనకు పవన్‌కల్యాణ్

షెడ్యూలు సిద్ధం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కార్యాలయం

తొలుత పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్తారు.

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ నెలలో జిల్లాల పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూలును ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సిద్ధం చేస్తోంది. తొలుత పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్తారు. అక్కడ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఆ పాఠశాలను పరిశీలిస్తారు. అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. కోనసీమ జిల్లా రాజోలులో పంచాయతీరాజ్‌శాఖ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## మీరు ఇచ్చిన హామీలు ఏమిటి..? చేస్తున్నది ఏమిటి?

- ఉద్యోగులకు సీఎం చంద్రబాబు చేసిన మోసాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగ్రహం
- పెండింగ్ డీఏలు ఇవ్వలేదు.. పీఆర్సీ వేయలేదు.. ఉద్యోగులకు దాదాపు రూ.31 వేల కోట్ల బకాయిలు పెట్టారు
- ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెడతారా? ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?
- కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధంతా భూ పందేరం మీద తప్ప.. ప్రజలు, ఉద్యోగులపై కాదు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎన్నికలకు ముందు ఉద్యోగులకు మీరు ఇచ్చిన హామీలు ఏమిటి? ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? అంటూ ముఖ్యమంత్రి చంద్రుబాబునాయుడును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. తీపి తీపి మాటలతో ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపి... తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా? రోడ్డు మీద నిలబెడతారా? ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఆర్సీ, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవ్స్ లేదా ఎన్‌క్యాష్‌మెంట్ లీవ్‌ల కింద ఉద్యోగులకు దాదాపు రూ.31 వేల కోట్ల బకాయిలు పెట్టారని ఎత్తిచూపారు. తమకు - మిగతా2లో

## ఈశాన్యంలో మిగులు వర్షాలు

- 112 శాతం వర్షపాతం నమోదయ్యే చాన్స్
- ఈనెల మూడో వారంలో దక్షిణాదిలోకి రుతుపవనాలు: ఐఎండీ

2లో



# ఇబ్రహీంపట్నంలో నారా వారి సారా తయారీ

**- మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపణ**

మైలవరం, మహానగర్

ఇబ్రహీంపట్నం గాజులపేట సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న పాత ఏఎన్నార్ బార్ లో నారావారి సారా తయారవుతుందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం ఆయన బార్ వద్దకు చేరుకుని మద్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజున ఇక్కడ పెద్ద ఎత్తున నారా వారి సారా తయారీ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున మద్యం తయారీ జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యేకి తెలీదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఆయన



బావమరిది పాత్ర లేదా? అన్నారు. మేము నీతి మంతులం, సంపద సృష్టిస్తామంటే ప్రజలు నమ్మి మీకు ఓట్లేశారని గుర్తు చేశారు. కానీ.. కల్తీ మద్యం తయారీ చేసి గడపగడపకి పంచుతామంటే ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు పెడతామంటే పెట్టుకోండన్నారు. జాతీయ రహదారి



ప్రక్కన ఇంత పెద్ద ఎత్తున వందల కోట్ల రూపాయల మద్యం తయారీ, విక్రయాలు జరుగుతా ఉంటే కనబడడం లేదా అన్నారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ అవినీతి వెనుక వున్న ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మీరు ఇచ్చిన హామీలు ఏమిటి..? చేస్తున్నది ఏమిటి..?

-మొదటిపేజీ తరువాయి

రావాల్సిన వాటి కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడంతో వారందరూ నరకయాతన అనుభవిస్తున్నారని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీరు పెట్టే బాధలు భరించలేకే ఇప్పుడు ఉద్యోగులంతా రోడ్డు మీదకు వస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. ఉద్యోగులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేసిన మేళ్లను.. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను జత చేస్తూ, చంద్రబాబు చేసిన మోసాలను ప్రశ్నిస్తూ తన 'ఎక్స్' ఖాతాలో సోమవారం వైఎస్ జగన్ పోస్టు చేశారు.

**అందులో ఆయన ఏమన్నారంటే...**

"చంద్రబాబు గారూ... మంత్రివర్గ సమావేశం జరిగిన ప్రతిసారి, ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీల అమలు గురించి, వారికి చెల్లించాల్సిన బకాయిల గురించి మీ నుంచి ప్రకటన వస్తుందని వారు ఆశగా ఎదురుచూడడం, చివరకు ఉసూరు మనిపించడం మీకు అలవాటుగా మారింది. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరం మీద తప్ప, ప్రజలు, ఉద్యోగస్తుల మీద కాదు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజలు, ఉద్యోగుల మీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవడం మీకు అలవాటే. మీరు పెట్టే బాధలు భరించలేక ఇప్పుడు వారంతా రోడ్డు మీదకు వస్తున్నారు. చంద్రబాబు గారూ.. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా? అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ అన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన పీఆర్సీ అంటూ ఊదరగొట్టారు. మరి దాని సంగతి ఏమైంది? మేం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాం. అంతేకాకుండా మా హయాంలోనే పీఆర్సీ వేసి, దానికి చైర్మన్‌ను కూడా నియమించాం. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఐఆర్ ఇవ్వకపోవడం ఒక మోసమైతే, ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందని ఉద్దేశపూర్వకంగా పీఆర్సీ చైర్మన్‌ను వెళ్లగొట్టారు. ఆ తర్వాత కొత్తగా ఎవరినీ నియమించకుండా ఉద్యోగస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారు. న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు.

**ఇచ్చే ఆలోచన మీకు లేదనిపిస్తోంది..**

ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్‌ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడమే లేదు. ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4 డీఏలు మొత్తం పెండింగ్. దసరా పండుగకు డీఏలు క్లియర్ అవుతాయని ఉద్యోగులంతా ఎంతో ఎదురుచూశారు. ఇప్పుడు దీపావళి పండుగ కూడా వస్తోంది. కానీ, ఇచ్చే ఆలోచన మీకున్నట్టు అనిపించడం లేదు.

సీపీఎస్/జీపీఎస్‌లను పునఃసమీక్షించి ఆమోదుయోగ్య పరిష్కారం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పారు. కానీ, మీరు అధికారంలోకి వచ్చాక ఒక్కసారైనా దీనిమీద రివ్యూ చేశారా? మా ప్రభుత్వ పాలనలో సీపీఎస్‌కు గొప్ప ప్రత్యామ్నాయంగా ఉద్యోగుల కోసం జీపీఎస్ తీసుకొచ్చాం. కేంద్ర ప్రభుత్వం సహా పలు రాష్ట్రాలు ఇప్పుడు ఇదే విధానంలో వెళ్తున్నాయి. మీరు... ఓపీఎస్‌ను తీసుకొస్తామన్నారు. మాకంటే గొప్పుగా చేస్తామన్నారు. కానీ, ఏమీ చేయకపోగా, ఉద్యోగస్తులను త్రిశంకు స్వర్గంలోకి నెట్టారు. మిమ్మల్ని నమ్మిన పాపానికి వారు తీవ్రంగా నష్టపోతున్నా, మీలో ఏ మాత్రం చలనం లేదు.

**ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి**

ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తామని చంద్రుబాబు హామీ ఇచ్చి... ఇప్పుడు ఏ తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తారో తెలియని పరిస్థితి తెచ్చారు. ప్రతి నెల ఉద్యోగులు జీతాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. కరోనా వల్ల తలెత్తిన ఆర్థిక సంక్షోభాల సమయంలోనూ మేం ఉద్యోగులకు జీతాలు సకాలంలోనే ఇవ్వగలిగాం. కానీ, ఆ రోజు మాపై మీరు తప్పుడు ప్రచారాలు చేశారు. ఇవాళ కరోనా లాంటి దారుణమైన పరిస్థితులు లేకపోయినా జీతాలు ఇవ్వలేకపోతున్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ అమలు చేయడం లేదు.

**వాలంటీర్లకు ఎగ్గొట్టారు.. వైద్యాన్ని రోడ్డున పడేశారు**

మీరు అధికారంలోకి రాగానే వాలంటీర్ల జీతాలను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, కుట్ర పన్ని వారి పొట్టకొట్టి ఇప్పుడు రోడ్డుమీద పడేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకూ మేలు చేస్తామని చెప్పి వారినీ ఇప్పుడు రోడ్డు ఎక్కేలా చేశారు. విలేజ్ క్లినిక్‌లు, పీహెచ్‌సీలు మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రులన్నింటినీ నిర్వీర్యం చేశారు. జీరో వేకెన్సీతో ప్రజలకు తోడుగా ఉండే వైద్య శాఖను రోడ్డున పడేశారు.

మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీలో పని చేస్తున్న దాదాపు 52 వేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేశాం. ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌ను కూడా మొదలుపెట్టాం. అర్హులైన 10,117 మందిని గుర్తించాం. వీరిలో 3,400 మందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు కూడా ఇచ్చాం. మిగిలినవారికి అన్ని ప్రక్రియలు ముగిసినా ఇప్పటివరకు అపాయింట్మెంట్లు ఇవ్వకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

**మళ్లీ దళారీ వ్యవస్థ...**

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని దోచుకునే అరాచక విధానాలకు స్వస్తిపలుకుతూ, వారికోసం ఆప్కాస్‌ను తీసుకొచ్చి దళారీ వ్యవస్థను అంతం చేశాం. దాదాపు లక్షమందికి సకాలానికే ఎలాంటి కత్తిరింపులు లేకుండా జీతాలను క్రమంతప్పకుండా ప్రతి నెల 1వ తారీఖునే ఇచ్చేవాళ్లం. ఇప్పుడు ఆప్కాస్‌ను రద్దుచేసి మళ్లీ దళారీ వ్యవస్థను తెస్తున్నారు. ఇంతకంటే అన్యాయం ఏముంటుంది? ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారందరికీ మేం అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాలు పెంచాం. మేం రాకుమునుపు వరకు వీరి జీతాల చెల్లింపుల బిల్లు నెలకు రూ.1,100 కోట్లు అయితే, మేం వచ్చాక రూ.3 వేల కోట్లకు పెంచాం.

**పేరుకే హెల్త్ కార్డులు... వాటితో ప్రయోజనం లేదు**

ఉద్యోగులకు ఈహెచ్ఎస్ కింద ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకపోవడంతో ఆస్పత్రులన్నీ వైద్యాన్ని నిరాకరిస్తున్నాయి. పేరుకు హెల్త్ కార్డులున్నా వాటి వల్ల ప్రయోజనం లేకుండా పోతోంది. ఈహెచ్ఎస్ కోసం ప్రభుత్వం వాటాగా ఇవ్వాల్సిన దాన్ని ఇవ్వకపోవడమే కాదు, తమ వాటాగా ఉద్యోగులు చెల్లించిన దాన్నికూడా విడుదల చేయడం లేదు. ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా? చంద్రబాబు గారూ.. దాదాపు రెండేళ్ల కాలంలో ఉద్యోగులకైనా, ప్రజలకైనా మీరు వెన్నుపోటే పొడిచారు. వారికి ఇచ్చిన హామీలన్నీ మోసాలుగా మారిపోయాయి. అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డెక్కుతూ మిమ్మల్ని ఎండగడుతున్నారు".

# పరిశుభ్రత అందరి బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

పరిశుభ్రతలో రాష్ట్రం పేరు నిలబెట్టాయని వివరించారు. హెూం కంపోస్టింగ్, సోర్స్ సెగ్రిగేషన్, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్, బీట్ ద హీట్, గ్రీన్ ఆంధ్రప్రదేశ్ ...ఇలా ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో ఫలితాలు సాధించామన్నారు. ప్రజల నుంచి పొడి చెత్త సేకరించి వారికి నిత్యావసరాలు తిరిగిచ్చేలా స్వచ్ఛరథం తెచ్చామని, త్వరలో మరో 100 మండలాలకు రథాలు రానున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయిందని విమర్శించారు. తిరుమలను కూడా అపరిశుభ్రంగా మార్చారని, చెత్త పన్ను వేసి చెత్తను మాత్రం వదిలేశారని దుయ్యబట్టారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి ఏపీని చెత్తరహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని సీఎం తెలిపారు. స్వచ్ఛమైన, పచ్చనైన, ఆరోగ్యకవంతమైన రాష్ట్రం కోసం అందరం పనిచేద్దామని పిలుపునిచ్చారు. యూజ్ అంట్ త్రో పాలసీ కాదు.. యూజ్-రికవరీ-రీయూజ్ పాలసీ అమలు చేస్తున్నామని తెలిపారు. సంజీవని పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. కోటి బీమా అందించేలా యాక్సెస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నామన్నారు. కాగా, ప్రతి నెల మూడో శనివారం సీఎం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' అవగాహన కార్యక్రమంలో పాల్గొంటున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను ఏడాదిలోగా తొలగించాలని సీఎం ఆదేశించారు. ఆయన చెప్పిన దానికంటే 15 రోజుల ముందే చెత్తను తొలగించేశాం" అని తెలిపారు.




అనంతరం 75 మందికి అవార్డులను ప్రదానం చేశారు.

**శుభ్రతలో ఇలా భాగమయ్యాం: విజేతలు**

"నాకు 350 ఇళ్లు కేటాయించారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే విషయంపై ఉదయం 11 గంటల వరకు ఆ ఇళ్లలోని వారికి అవగాహన కల్పిస్తున్నాం. మధ్యాహ్నం నుంచి కాలువలను శుభ్రపరుస్తున్నాం" అని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన విజేత తౌడురాజు సభలో వివరించారు. వంట చేయడం వల్ల వచ్చే చెత్తను కంపోస్టుగా తయారుచేసి కూరగాయాలు పండిస్తున్నవైనాన్ని గుంటూరుజిల్లా పొన్నూరు మండలానికి చెందిన విజేత అనే మహిళ తెలిపారు. ఈ సభలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు స్వగ్రామానికి ముఖ్యమంత్రి**

తమ్ముడు రామ్మూర్తి సంవత్సరీకానికి హాజరు

ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం స్వగ్రామమైన తిరుపతిజిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెకు రానున్నారు. గతేడాది ఆయన సోదరుడు నారా రామ్మూర్తినాయుడు అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన సంవత్సరీకం సందర్భంగా స్వగ్రామంలో జరిగే కార్యక్రమానికి బాబు హాజరుకానున్నారు. కాగా, మంత్రి లోకేశ్ సహా చంద్రబాబు కుటుంబసభ్యులు సోమవారం రాత్రికే నారావారిపల్లి చేరుకున్నారు.

## నకిలీ మద్యం మాఫియాతో లింకులు ఉన్న టిడిపి నేతలను ఎందుకు అరెస్ట్ చేయలేదు?

**బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్**

అమరావతి, మహానగర్

నకిలీ మద్యం మాఫియాపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం మాఫియాతో లింకులు ఉన్న టిడిపి నేతలను ఇంత వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. నకిలీ మద్యం ఎక్కడెక్కడ తయారైంది? ఏఏ ప్రాంతాలకు సరఫరా అయింది? ఏఏ షాపుల్లో విక్రయించారు? ఎంత మద్యం అమ్ముడైంది? ఈ వివరాలన్నీ సేకరించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో మద్యం అలవాటు ఉన్న వారందరికీ పరీక్షలు చేయించాలన్నారు. నకిలీ మద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. నకిలీ మద్యం తయారీ వెనుక ఉన్న పెద్దల పాత్రను బయటికి తీయాలన్నారు. సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపిస్తే గానీ వాస్తవాలు వెలుగులోకి రావని రామచంద్రయాదవ్ హితవు పలికారు

## విప్లవాత్మక సాంకేతికతను అభివృద్ధి చేసిన రుసాల్

విజయవాడ

ప్రపంచంలోని అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తిదారులలో ఒకటైన రుసాల్, విద్యుద్విశ్లేషణ ద్వారా స్క్రాప్ నుండి అధిక-నాణ్యత అల్యూమినియంను ఉత్పత్తి చేసే సాంకేతికతకు మార్గదర్శకత్వం వహించింది. ఈ సాంకేతికత మలినాలతో కూడిన ఆఫ్-గ్రేడ్ స్క్రాప్‌ను రికార్డు స్థాయిలో తక్కువ కార్బన్ పాదముద్ర కలిగిన లోహంగా రీసైకిల్ చేయడం సాధ్యం చేస్తుంది. అల్యూమినియం స్క్రాప్‌ను తిరిగి ప్రాసెస్ చేయడంలో రుసాల్ ఒక విప్లవాత్మక పురోగతిని సాధించింది. ఆఫ్-గ్రేడ్ స్క్రాప్‌ను విద్యుద్విశ్లేషణ ద్వారా ఎలక్ట్రోకెమికల్ రీప్రాసెసింగ్ కార్యకలాపాలను కంపెనీ పేటెంట్ చేసింది. ఇది గ్రేడ్ పి1020 యొక్క ప్రాథమిక అల్యూమినియంకు సమానమైనది. అల్యూమినియం పరిశ్రమకు ఒక ముఖ్యమైన సమస్య కలుషితమైన స్క్రాప్‌ను తిరిగి ప్రాసెస్ చేయడం. రుసాల్ వినూత్న సాంకేతికత దాని నాణ్యతను కోల్పోకుండా, ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఫుడ్ ప్యాకేజింగ్ పరిశ్రమలు వంటి హై-టెక్ పరిశ్రమలలో తిరిగి ప్రాసెస్ చేయబడిన లోహాన్ని ఉపయోగించే సామర్థ్యాన్ని కోల్పోకుండా పూర్తి స్థాయి క్లోజ్డ్ సైకిల్ మెటల్‌ను అందించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరిస్తుంది. రుసాల్ అభివృద్ధి చేసిన కుండ ప్రత్యేకమైన డిజైన్ తక్కువ ఖర్చుతో, అధిక శక్తి సామర్థ్యంతో స్క్రాప్ యొక్క ఎలక్ట్రోకెమికల్ చికిత్సను నిర్ధారిస్తుంది. ఈ సాంకేతికత ఆఫ్-గ్రేడ్ స్క్రాప్ ను పి1020 అల్యూమినియంగా మారుస్తుంది.

## ఎన్ఎస్ఈ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ బ్లాక్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌కు భూమిపూజ

విజయవాడ

నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసి)తో భాగస్వామ్యం చేసుకొని, నవీ ముంబైలో మల్టీస్పెషాలిటీ బ్లాక్, 60 పడకల బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌తో కూడిన అద్భుతమైన జి ప్లస్ 11 అంతస్తుల క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించింది. దేశంలోనే అతిపెద్దదిగా, అలాగే దక్షిణాసియా ప్రాంతంలో అతిపెద్ద సదుపాయంగా నిలిచే ఈ ఆధునిక హాస్పిటల్, సంవత్సరానికి సుమారు 1.3 లక్షల అవుట్‌పేషెంట్ రోగులకు చికిత్స అందించడంతో పాటు, 600కుపైగా ప్రాణాలను రక్షించే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విధానాలను నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. 2.4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడానికి సుమారు ?380 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. లార్సెన్ అండ్ టూబ్రో ఈపీసీ మోడ్‌లో నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, ఈ హాస్పిటల్ జూలై 2027 నాటికి కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. దేశంలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ఒక కీలక ముందడుగుగా, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా తన సీఎస్ఆర్ చొరవలో భాగంగా, ఎన్ఎస్ఈ ఫౌండేషన్ ద్వారా అమలు చేయబడుతున్న ప్రాజెక్ట్ కింద, భారత ప్రభుత్వ అణుశక్తి విభాగం ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థ టాటా మెమోరియల్ సెంటర్ స్థాపించిన అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ ట్రీట్‌మెంట్, రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ క్యాన్సర్ తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఎన్ఎస్ఈ సౌకర్యం క్యాన్సర్ రోగులకు తోడు ఉండే అనారోగ్యాల చికిత్స కోసం సాధారణ, సూపర్-స్పెషాలిటీ వైద్య సేవలను అందించనుంది. ఇందులో 60 పడకల బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రం ఏర్పాటు చేయబడుతుంది. తద్వారా ఇది దేశంలోనే కాకుండా దక్షిణాసియా ప్రాంతంలో కూడా అతిపెద్ద క్యాన్సర్ హాస్పిటల్ అవుతుంది. ఈ ప్రాణరక్షక వైద్య సేవలను రోగులకు పూర్తిగా ఉచితంగా లేదా అధిక సబ్సిడీ ధరలతో అందించడం ద్వారా సామాజిక బాధ్యతను మరింతగా విస్తరించనుంది. ఈ ఆధునిక వైద్య సదుపాయం జూలై 2027 నాటికి కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది.

## ఈశాన్యంలో మిగులు వర్షాలు

విశాఖపట్నం



ఈశాన్య రుతుపవనాల సీజన్‌లో ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురవనున్నాయి. భారత వాతావరణ శాఖ(ఐఎండీ) సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. అక్టోబరు నుంచి డిసెంబరు వరకూ ఈశాన్య రుతుపవనాల కాలంగా పరిగణిస్తారు. తమిళనాడు/పుదుచ్చేరి, రాయలసీమ, కోస్తాంధ్ర, కేరళ, దక్షిణ కర్ణాటకకు ఈ రుతుపవనాలు పరిమితమవుతుంటాయి. ఈ మూడు నెలల కాలంలో దీర్ఘకాల సగటులో 112 శాతం, అదే అక్టోబరు నెలలో అయితే 115 శాతం వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఈ నెల 17 నుంచి 21వ తేదీ మధ్యన ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని పలు మోడళ్లు అంచనా వేస్తున్నాయి.

**నేడు రాయలసీమలో భారీ వర్షాలు**

ఎండ తీవ్రం గా ఉండటం, మరోవైపు సముద్రం నుం చి తేమగాలులు వీయడంతో వాతావరణ అనిశ్చితి నెలకొని సోమవారం రాష్ట్రంలో ఎక్కువచోట్ల వర్షాలు కురిశాయి. కాగా, చిత్తూరు పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తాయని, రాయలసీమలో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం, 7 అక్టోబర్ 2025




www.viswamvoice.com



## ప్లాస్టిక్ కవర్లపై పోరాటం

# పైసా పైసా వ్యాపారం చేసే వాళ్ళు మీదా..!

**ప్లాస్టిక్ కవర్లు చేసే కంపెనీలకు అనుమతులు ప్రభుత్వం ఎందుకు ఇవ్వాలి..?**
**డివిజన్ వారిగా డీలర్లు మీద లేని ఆంక్షలు చిన్న చిన్న షాప్ మీద ఏంటి..?**
**షాప్‌లకు అద్దెలు కట్టుకుంటూ కుటుంబాలకు చాలిసాలని సంపాదన!**
**చిన్న చిన్న వ్యాపారస్థులపై లేనిపోని ఫైన్ అంటూ డబ్బులు వసులు**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్లాస్టిక్‌పై పోరాటం అంటూ ఇటీవల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పిలుపు నివ్వడం తెలిసిందే.అదే విధంగా గతంలో రామచంద్రపురం డివిజన్ లో కూడా ఇచ్చినది కూడా విధితమే. అయితే ప్లాస్టిక్ వాడటం పర్యావరణం మీద ప్రభావం పడి కాలుష్యం ఏర్పడే పరిస్థితి అందుకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించడం అలానే ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ భవితరాలుకు బాటలు వేసినట్లే.అయితే నిజానికి ప్లాస్టిక్ కవర్లు తయారు చేసే కంపెనీలకు అనుమతులు అధికారంలో ఎ ప్రభుత్వం వున్నా అనుమతులు ఇస్తూనే వుంటారు. నిజానికి ప్లాస్టిక్ వాడద్దు అని చెప్పే ప్రభుత్వం అధికారులు, నాయకులు తయారు చేయడానికి అనుమతులు ఇచ్చే వారే కదా. అలాంటప్పుడు అవి డబ్బులు పెట్టి కొన్న సామాన్య ప్రజలుకు,అవి అమ్ముతున్న చిన్న చిన్న వ్యాపారం చేసే వాళ్ళకు ఫైన్ రూపంలో డబ్బులు కటించుకుంటున్న ప్రభుత్వ అధికారులు.ఇంతకీ ప్లాస్టిక్ తయారీకి అనుమతులు ఇచ్చింది వాళ్లే,వాడకూడదు అని చెపింది వాళ్లే మధ్యలో చిన్న చిన్న వ్యాపారస్థులు, సామాన్య ప్రజలు మీద ప్లాస్టిక్ నిషేధం అంటూ ఆంక్షలు విధిస్తూ డబ్బులు రూపంలో ఫైన్ వేసి భారం మోపుతున్న ప్రభుత్వ అధికారులు.అంటే ఎలా ఉంది అంటే సిగరెట్ తయారు చేసే కంపెనీలు వాటి పెట్టిలపై సిగరెట్ తాగితే ఆరోగ్యానికి హానికరం అని రాసి కోట్లు రూపాయలు సంపాదిస్తూన్న బాధబాబులు నో ఫైన్. కాని అవి కష్టపడి కులి పని చేసుకుంటూ ఏదో అలాటు పడిపోయి సిగరెట్ కొని కలుస్తుంటే వాళ్ళు ఫైన్.ఇదేక్కడా న్యాయం. ఎలా ఉంది అంటే దున్నపోతు ఈనింది దూడను కట్టేయండి అనే సామెత గుర్తుకు వస్తుంది. కంపెనీలు తయారు చేసాక డివిజన్ వారిగా డీలర్లు వుంటారు,అలానే హెూల్ షేల్ షాప్ లు ఉంటాయి, అవి ఎక్కడ తయారు అవుతాయ్యో,ఎక్కడ నుండి వస్తాయ్యో, ఎవరు మెయిన్ డీలర్ షిప్ తీసుకొని నడుపుతున్నారానే విషయాలు ప్రభుత్వ అధికా రులుకు తెలియకుండా ఉంటాయా?.మరి అలాంటప్పుడు సామాన్య ప్రజలు మరియు చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వాళ్ళని బాధితులను చెయ్యడం ఎంతవరుకు కరెక్ట్ అంటారు.ఏదోలా కుటుంబం ఫోషణ నిమిత్తం చిన్న వ్యాపారం చేసుకుంటూ,షాప్ లకు అద్దెలు కట్టుకుంటూ, చాలి సాలని ఆదాయంతో జీవనం సాగిస్తున్న సామాన్య ప్రజలును బాధితులను చేస్తూ వాళ్ళ బ్రతుకు బండికి భారం మోపుతున్నారనే విషయాలుపై ప్రభుత్వాలు,అధికారులు ఆలోచించాలి. నిజానికి గ్లోబల్ వార్నింగ్ దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్లాస్టిక్ తయారు చేసే కంపెనీలు మరియు వాటికి సహకరించే వాళ్ళని విచారించి వారికి వేరే ప్రొడక్ట్ తయారు చేసే విధంగా అడుగులు వేయాలి.ఎందుకంటే ఎంతో మంది కార్మికులును కూడా దృష్టిలో పెట్టుకుని వాళ్ళు మళ్ళీ రోడ్డున పడకుండా ఉండేలా కొత్త మార్గాలు అన్వేశించాలి. అంతే గాని ధర్జాగా పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ పై వ్యాపారం చేసే వాళు ్ళని వదిలేసి సామాన్య ప్రజలు మీద చిన్న చిన్న వ్యాపారాలు చేసే వాళ్ళ మీద ఆంక్షలు విధించడం మీద ఒక సారి ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఆలోచించాలి. వివరణ పెయ్యల శ్రీనివాస్ (జర్నలిస్ట్)డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోన సిమ జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ మరియు రామచంద్రపురం నియోజకవర్గం.

## అంతర్వేది పల్లిపాలెం హార్బర్ నిర్వహణ ఆర్ఆర్ ఏజెన్సీకే..

### జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్





**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్వేది పల్లిపాలెం హార్బర్ నిర్వహణను ఆర్ ఆర్ ఏజెన్సీకి ఫైన లైజ్ చేస్తూ రాబోయేనవంబర్ నుండి అప్పగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వ హించి హార్బర్ అభివృద్ధి గురించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 26 లక్షలతో వివిధ పనులకు అంచనాలు రూపొందించడం జరిగిందని ఈ పనులు నవంబర్ లోపు పూర్తి చేసి నవంబర్ నుండి నిర్వహ ణను ఆర్ ఆర్ ఏజెన్సీకి అప్పగించడం జరుగుతుం దన్నారు. భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ విభాగం జల జీవన్ మిషన్ ద్వారా హార్బర్ అవసరాల నిమిత్తం వాటర్ ట్యాంకు ను నిర్మిం చాలని ఉపాధి హామీ అనుసంధానంతో అప్రోచ్ రోడ్డును విద్యుత్ సరఫరా ను ఏపీ ఈపీడీసీఎల్ ఏర్పా టు చేయాలని ఆదేశించారు ఒప్పందపు పత్రాలపై ఆర్డిఓ మత్స్యశాఖ సంతకాలు చేయాలని ఆయన ఆదేశిం చారు. హార్బర్ నిర్వహణ ద్వారా అంతర్వేది ప్రాంతంలో మత్స్యకారుల జీవనో పాదులను మెరుగు పరచా లని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. పొదలు తొలగిం పు నిఘా నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు పూర్తి స్థాయి వసతుల కల్పన కల్పించి సమర్థవంతంగా నిర్వహణ చేపట్టి స్థానిక సముద్ర తీర మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని అధికారులను శాసనసభ్యులు వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జా యింట్ కలెక్టర్ నిశాంతి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్ ఆర్ ఏజెన్సీ ప్రతినిధులు ఆర్డీవో కే.మాధవి, జిల్లా మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఏవీఎస్ రామన్ ట్రాన్స్కో ఎస్సీ బి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అప్పారి మహేష్ జన్మదిన వేడుకలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మం డలం సిరిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పి.గన్నవరం నియోజక వర్గం ఐటీడీపీ అధ్యక్షులు అప్పారి మహేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లయ్య పుల్లేటికుర్రులో ఆయన నివాస గృహంలో అప్పారి మహేష్ ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అయినవిల్లి మండలం బిసి సెల్ కార్యదర్శి కొప్పిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక మంత్రి సుభాష్ మామూలోడు కాదు..

**నిరుపేదల జీవితాల్లో చిరునవ్వులు నింపడమే మంత్రి లక్ష్యం   సేవే పరమావధిగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం**
**ఏడు కుటుంబాలకు బడ్డీ కొట్లు అందజేసిన మంత్రి సుభాష్**







**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో ఎలాంటి జీవన ఉపాధి లేని కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ అండగా నిలిచిన మంత్రి సుభాష్.అందులో భాగంగా ఏడు కుటుంబాలకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు గాను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తయారు చేయించిన ఐరన్ బడ్డీ కొట్లను మంత్రి సుభాష్ అయన తండ్రి సత్యం చేతుల మీదుగా సోమవారం అందజేసి,షావులను ప్రారంభించారు. అలానే రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్ లను సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. మారుతున్న ఆధునిక కాలానికి అనుగుణంగా ద్విచక్ర వాహన మెకానిక్‌లు వృత్తి నైపుణ్య మెలకువలు పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 78 మంది ద్విచక్ర వాహన మెకానిక్ దారులకు నెల రోజులపాటు ద్రాక్షారామంలో ఇవ్వనున్న బిఎస్6,బిఎస్7 బైక్ రిపేర్ నేర్చుకొనుటకు ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక టెక్నాలజీ కు అనుగుణంగా, నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని పోటీ పడాల్సిన పరిస్థితి ఉందన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న మెకానిక్ లకు ముద్ర రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు, బ్యాంకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో యువతి యువకుల కోసం ఇప్పటికే పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నారని ఉదహరించారు. మరి ముఖ్యంగా 125 మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

### బ్రిటిష్ సర్వే కొలమానం ప్రకారం

## సరిహద్దు రాళ్ళు ఏర్పాటు : కలెక్టర్

**అసెంబ్లీ నియోజకవర్గంలో రాష్ట్ర జలవనుర్ల శాఖ చరిత్రలో నిలిచిపోతుంది : ఎమ్మెల్యే ఆనందరావు**





**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనం దరావు స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బ్రిటిష్ కాలము నాటి మ్యాపులు సర్వే ప్రమాణాల ప్రకారం పంట కాలువలు డ్రైనేజీలకు సర్ ఆర్థర్ కాటన్ రూపొం దించి న సరిహద్దులు ఆధారంగా సర్వే ప్రయోగాత్మకంగా నిర్వహించి సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్ట డం జరిగిం దని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. సోమవారం ఈ మేరకు నడిపూడి లాకు వద్ద బ్రిటిష్ కొలమానం ప్రకారం సర్వే నిర్వహించి సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసే ప్రక్రి యకు నాంది పలికారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న డ్రైన్లు పంటకాలు వలు సర్వేను నాలుగైదు నెలల్లో పూర్తి చేసి పూర్తిగా ఆక్రమణలను తొలగిస్తూ సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. అలాగే నూతనంగా జిల్లా ఏర్పాటు కావడం, రైతులకు సకాలంలో సాగునీరు అందించడంతోపాటు మురుగునీరు సవ్యంగా పారేలా చర్యలు చేపట్టి పంటలు ముంపుకు గురికాకుండా ఉండేలా అడ్డంకులను తొలగించడం, పెరుగుతున్న జనాభా అవసరాలు కనుగుణంగా ట్రాఫిక్ పూర్తిగా నివారిం చేందుకు గ్రామాలలో వాణిజ్య కూడళ్ళు, రద్దీ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలు సర్వే ప్రకారం తొలగిస్తూ పంచా యతీలు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. సర్వే అనంతరం బ్రిటిష్ సర్వే కొలమానం ప్రకారం 100 మీటర్లకు ఒక సరిహద్దు రాయిని ఏర్పాటు చేసి ఆ స్తంభంపై ఇయర్ మార్క్ పూర్తి వివరాలను రాయించడం జరుగుతుం దన్నారు. భవిష్యత్తులో ఎవరు ఈ సరిహద్దు దాటి ముందుకు రాకూడదని ఆయన హెచ్చరించారు ఆక్రమణలను న్యాయ బద్ధంగా తొలగించేందుకు ఆయా గ్రామాల ప్రజలు పూర్తిగా జిల్లా యంత్రాం గానికి సహకరించాలన్నా రు. స్థానిక శాసనసభ్యులు స్ఫూర్తితో సోమవారం నడికుడి లాకు వద్ద బ్రిటిష్ సర్వే ప్రమాణాలకు అనుగు ణంగా సర్వే నిర్వహించి తొలుతగా సరిహద్దు రాయి ని స్థాపించడం జరిగిందన్నా రు. తొలుతగా అమలా పురం నియోజకవర్గం లో రెండు నెలల్లో పంట కాలు వలు మురికి కాలు వలు గట్లు సర్వే నిర్వహించడం తదుపరి సరిహద్దు రాళ్లు స్థాపించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ సంబంధించి ఆర్డిఓ నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ నోడల్ అధారిటీగా వ్యవహ రిస్తారన్నారు. స్థానిక శాసన సభ్యులు ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర జల వనరుల శాఖ చరిత్రలోనే నిలిచిపోయేలా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి సహకారంతో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని ప్రధాన పంట కాలువలు మురుగు కాలువలు సరిహద్దుల వెంబడి బ్రిటిష్ కాలం నాటి మ్యాపులు ఆధారంగా సర్వే నిర్వహించడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బ్రిటిష్ కాలం నాటి సర్ ఆర్దర్ కాటన్ ఏర్పాటుచేసిన ఈ వంట కాలువలు డ్రైనేజీ వ్యవస్థ మ్యాప్ ఆధారంగా ఈ సర్వే ను నిర్వహించి పూర్తిగా ఆక్రమణలను తొలగిస్తూ రైతాంగానికి మేలు చేకూర్చే దిశగా ముం దడుగు పడిందన్నారు. కాలానుగుణంగా పెరుగు తున్న అవసరాలకు ఈ సర్వే సరిహద్దు రాళ్ల ఏర్పాటు ప్రక్రియ ఎంతగానో దోహదపడగలదన్నారు. ఎక్కడ స్పష్టమైన రికార్డులు లేకపోవడం తో బ్రిటిష్ కాలం నాటి సర్వే ప్రకారం ఈ ప్రక్రియను అమలు చేస్తున్నామన్నారు. కావున అందరి సహకారంతో ఒక యజ్ఞం మాదిరిగా రైతులు ప్రజలు పూర్తిగా భాగస్వా మ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. చమురు సహజవాయువు నిక్షేపా లను వెలికితీస్తున్న సంస్థలకు ఈ సర్వే వల్ల ఆక్రమ ణలు తొలగించబడి సుమారు 50 అడుగులు విస్తరణతో రోడ్లువెడల్పు చేయబడి పటిష్టమైన రహదారులు నిర్మించేందుకు ఈ సర్వే ఉపకరి స్తుందన్నారు. గ్రామాలకు రోడ్ల విస్తరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆర్డీవో కే.మాధవి అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు నాయకులు మెట్ల రమణబాబు తాసిల్దార్ అశోక్ ప్రసాద్ రెవెన్యూ సర్వే సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చాగంటి వారికి పంతం వారి వివాహ ఆహ్వాన పత్రిక



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ సర్పవరంలో వేంచేసిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణస్వామి వారి దివ్యక్షేత్రం మహిమాన్వితాన్ని తమ అమూల్య ప్రవచనాల ద్వారా ప్రాచుర్యంలోకి తీసుకు రావాలని ప్రవచన బ్రహ్మ చాగంటి కోటేశ్వరరావును కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కోరారు. సోమవారం ఎమ్మెల్యే పంతం తన కుమారుడు సందీప్ వివాహ మహెూత్సవానికి రావల్సిందిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం చాగంటితో శ్రీ భావనారాయణస్వామివారి ఆలయ వైభవం పెంచడంలో తమ ప్రవచనాలతో సమాజానికి తెలియజేయాలని కోరారు. స్వామి ఆలయంను టెంపుల్ టూరిజంలో చేర్చాలన్న సంకల్పాన్ని చాగంటి ముందు ఎమ్మెల్యే ప్రస్తావించారు. అలాగే నారదకుండం సరస్సు తీరాన ఉన్న దక్షిణామూర్తి ఆలయాన్ని మరింత సుందరవదనంగా తీర్చేందుకు చర్యలు చేపడతామని ఈ ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా స్వామి దక్షిణాముఖంగా మర్రిచెట్టు క్రింద స్వామి ఉండటం ఈ ప్రాంత వాసులు చేసుకున్న పుణ్యఫలమన్నారు. అలాంటి ఆలయ అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పంతం అన్నారు.

# ఎడిటర్ వాయిస్

## విశ్వమానవ ఉత్సవం

ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన పత్తి పంట కేవలం వస్త్ర పరిశ్రమకే కాదు, కోట్లాది మంది రైతుల జీవనాధారంగా నిలుస్తుంది. తెల్ల బంగారం అని పిలువబడే ఈ పంటకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం కల్పించడం లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐక్యరాజ్య సమితి వాణిజ్యాభివృద్ధి సదస్సు వంటి అంతర్జాతీయ సంస్థలు కలిసి 2019లో మొదటిసారిగా ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ప్రారంభించాయి. 2019 అక్టోబర్ 7న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో జరిపారు. పత్తి ఉత్పత్తి దారులు, వ్యాపారులు, దుస్తుల తయారీ పరిశ్రమ, రైతులు, మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ పంట ప్రాధాన్యాన్ని గుర్తు చేసుకునే రోజు ఇది. పత్తి కేవలం ఒక పంట మాత్రమే కాదుబీ అది లక్షలాది మంది రైతుల జీవనాధారం, దుస్తుల పరిశ్రమకు మూలాధారం, ప్రపంచ వ్యాపార చరిత్రలో ఒక ప్రధాన విభాగం.ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం పత్తి పంట యొక్క ప్రాధాన్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించటం, దాని ఉత్పత్తి, వ్యాపారం, పర్యావరణ అనుకూలత, ఆర్థిక ప్రాధాన్యతలపై అవగాహన కల్పించడం. పత్తి రైతులు ఎదుర్కొనే సమస్యలు, ధరల మార్పులు, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై చర్చించటానికి, స్థిరమైన సాగు పద్ధతులను ప్రోత్సహించటానికి ఈ దినోత్సవం ఒక అంతర్జాతీయ వేదికగా నిలుస్తుంది.ప్రపంచ వ్యాప్తంగా ఎనభైకి పైగా దేశాలు పత్తిని సాగు చేస్తున్నాయి. చైనా, భారతదేశం, అమెరికా, బ్రెజిల్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. వీటిలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పత్తి సాగు దేశంగా నిలుస్తుంది. దేశంలోని మహారాష్ట్ర, తెలంగాణ, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు పత్తి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఎండ ప్రాంతాలు, వర్షాధారిత భూభాగాలు పత్తి సాగుకు అత్యంత అనుకూలమైనవిగా గుర్తించబడ్డాయి. భారతదేశం ప్రపంచ పత్తి ఉత్పత్తిలో కీలక స్థానం కలిగి ఉంది. చైనా తరువాత భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారు. దేశవ్యాప్తంగా సుమారు 130 లక్షల హెక్టార్ల భూమిలో పత్తి సాగు జరుగుతోంది. సంవత్సరానికి సగటున 360–400 లక్షల గింజల బేళ్ల ఉత్పత్తి అవుతుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు ప్రధాన పత్తి ఉత్పత్తి ప్రాంతాలు. భారతదేశం ప్రపంచ పత్తి ఎగుమతుల్లో కూడా మొదటి మూడు స్థానాల్లో ఉంటుంది. "మేడ్ ఇన్ ఇండియా కాటన్" అనే పేరుతో భారత పత్తి ప్రపంచ మార్కెట్లో నాణ్యతకు ప్రతీకగా నిలుస్తోంది. పత్తి పంట కేవలం వస్త్ర తయారీకి మాత్రమే కాకుండా అనేక అనుబంధ రంగాలకు ప్రాణాధారంగా నిలుస్తుంది. పత్తి విత్తనాల ద్వారా నూనె, పిండి, పశువుల మేత తయారీ జరుగుతుంది. అలాగే టెక్స్టైల్ మిల్లులు, హ్యాండ్లూమ్ పరిశ్రమలు, తాడు తయారీ, మెడికల్ కాటన్ ఉత్పత్తులు వంటి అనేక రంగాలకు పత్తి ప్రధాన ముడి సరుకుగా ఉంది. ఈ విధంగా పత్తి పంట దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థంభంగా నిలుస్తుంది. ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా పత్తి రైతుల సంక్షేమం, వారికి సరైన ధర భరోసా, కొత్త రకాల విత్తనాల అభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగం, పర్యావరణ అనుకూల సాగు విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు చర్చలు నిర్వహిస్తాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ పరిధిలో ప్రారంభమైన "కాటన్–4" ప్రాజెక్టు (బుర్కినా ఫాసో, చాడ్, మాలి, నైజర్) పత్తి ఉత్పత్తి దేశాల అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి కోసం రూపొందించ బడింది. పత్తి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడే పంట. ఇది సహజమైన, బయో డిగ్రేడబుల్ ఫైబర్ కావడంతో ప్లాస్టిక్, పాలిస్టర్ వంటి కాలుష్య కారక పదార్థాలకు ప్రత్యామ్నాయం అందిస్తుంది. పత్తి ద్వారా తయారయ్యే వస్త్రాలు పర్యావరణానికి మేలు చేసే స్థిరమైన వినియోగ పదార్థాలుగా నిలుస్తాయి. "కాటన్ ఈజ్ లైఫ్" అనే నినాదం పత్తి మనిషి జీవితంలో ఉన్న అంతర్భాగాన్ని ప్రతిబింబిస్తుంది.భారతదేశంలో ఈ రోజు సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు పత్తి రైతుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణలు, విత్తనాల ప్రదర్శనలు, ఎగుమతుల



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# శ్రామికుల చైతన్యాన్ని పెంచే

# శ్రామిక దినోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం శ్రామికుల హక్కులు, సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం, సమాన అవకాశాలు, న్యాయపరమైన వేతనం, సామాజిక భద్రత వంటి అంశాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తించడానికి, ప్రోత్సహించడానికి, శ్రామికుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ప్రత్యేక వేదికగా మారింది. ఇది కేవలం ఒక సాంప్రదాయ, గుర్తింపు రోజు మాత్రమే కాదు. ప్రతి దేశం, ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి శ్రామికుల హక్కులు, భద్రత, గౌరవం కోసం కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేసుకునే, చైతన్యం పెంచే, సమాజంలో సమానత్వం, న్యాయం, శాంతి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి ముఖ్యమైన ఒక వేదిక. మంచి పని అంటే కేవలం జీతం పొందే అవకాశం మాత్రమే కాదు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం, ఇది వ్యక్తికి సామాజిక గౌరవం, భద్రత, వృత్తిపరమైన అభివృద్ధి, జీవన ప్రమాణాలను మెరుగుపరచే అవకాశాలను కల్పించే పని పరిస్థితులను సూచిస్తుంది. మంచి పని లక్షణాల్లో సరసమైన వేతనం, పని స్థలంలో హక్కులు, సామాజిక భద్రత, భద్రత కలిగిన పని వాతావరణం, సమాన అవకాశాలు ముఖ్యంగా ఉంటాయి. సరసమైన వేతనం అంటే పనికి తగిన, గౌరవంగా జీవించడానికి సరిపడే వేతనంబీ పని హక్కులు అంటే యూనియన్లలో చేరే, సమిష్టి బేరసారాలు చేసుకునే హక్కుతో పాటు ప్రాథమిక హక్కులను గౌరవించడంబీ సామాజిక భద్రత అంటే ఆరోగ్య సంరక్షణ, పెన్షన్, సెలవులు, ప్రసూతి సెలవులు వంటి రక్షణలను కల్పించడంబీ పని భద్రత అంటే సురక్షితమైన, ప్రమాదము లేనిది, ఆరోగ్యకరమైన వాతావరణంబీ సమాన అవకాశాలు అంటే లింగం, జాతి, మతం ఆధారంగా వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశం కల్పించడం. ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం 2008లో అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమై, శ్రామికుల హక్కుల పరిరక్షణ, సమాజంలో సమానత్వం, ఆర్థిక వృద్ధికి పునాదులు వేయడానికి కీలకంగా మారింది. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ర్యాలీలు, చర్చా



కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో శ్రామికుల సమస్యలు, నూతన శ్రామిక విధానాలు, భద్రతా మార్గదర్శకాలు, యువ శ్రామికుల పరిస్థితులు, స్త్రీ శక్తి ఉద్యోగాల్లో సమన్వయం వంటి అంశాలను చర్చిస్తారు. ప్రధానంగా శ్రామికుల హక్కుల పరిరక్షణ, సమాన జీతాలు, పని వేళల నియంత్రణ, స్త్రీ–పురుషుల సమాన అవకాశాలు, సురక్షిత పని వాతావరణం, ప్రమాదాల నివారణ, వృత్తిపరమైన గుర్తింపు, ఉద్యోగ సంఘాల మద్దతు, ఆర్థిక స్థిరత్వం, సమాజంలో సమానత్వం వంటి అంశాలను ప్రాధాన్యం ఇస్తారు. ఈ విధంగా ప్రతి పని స్థలం వ్యక్తులకు గౌరవప్రదమైన, భద్రత కలిగిన, సమానత్వంతో కూడిన పని పరిస్థితులను కల్పించ గలుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో ఈ రోజును జరుపుకుంటారు. దీని ద్వారా శ్రామికులు మరియు కార్మిక సంఘాలు శాంతి, ప్రజాస్వామ్యం, సమానత్వం, భద్రత కలిగిన పని స్థలాలను సృష్టించడంలో తమ కృషిని కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకుంటారు. భారత దేశంలో, అనధికారిక రంగంలో పనిచేసే శ్రామికులు, మహిళా శ్రామికులు, యువ శ్రామికులు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం భారతదేశంలో కూడా శ్రామికుల హక్కుల పరిరక్షణకు, సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం సృష్టించడానికి ఒక ముఖ్యమైన వేదికగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 2.78 మిలియన్ల మంది శ్రామికులు పని సంబంధిత గాయాలు, వ్యాధుల కారణంగా మరణిస్తారు. 374 మిలియన్ల మంది గాయపడ్డారు. ఈ గణాంకాలు శ్రమ భద్రతా మార్గదర్శకాలు, శ్రామిక హక్కుల పరిరక్షణ, సురక్షిత పని వాతావరణం అవసరాన్ని స్పష్టంగా చూపుతాయి. మంచి పని కోసం ప్రపంచ దినోత్సవం శ్రామికులు జీవన ప్రమాణాలను పెంచే, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడంలో, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో కీలకంగా మారింది. ఇది ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం, అంతర్జాతీయ స్థాయిలో సమానమైన, భద్రత కలిగిన, గౌరవ ప్రదమైన పని పరిస్థితులను సాధించే పునాదిని సృష్టిస్తుంది. ఈ సందర్భం ప్రతి దేశం, ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి శ్రామికుల హక్కులు, భద్రత, గౌరవం కోసం కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేసుకోవడానికి గొప్ప అవకాశం. మన సమాజం, వృత్తిపరంగా ఎదుగుతున్న ప్రతి వ్యక్తి ఈ దినోత్సవం ద్వారా మంచి పని, సమానత్వం, భద్రత మరియు గౌరవం కోసం చురుకుగా కృషి చేయాలి.

# తెలుగు భాషా మార్గదర్శకులు

తెలుగు సాహిత్య చరిత్రలో భాషా శాస్త్ర పరిశోధనలకు, విద్యా రంగాభివృద్ధికి, సాహిత్య సృజనకు జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయ పండితుడు గంటి జోగి సోమయాజి. ఆయన ఒక సమగ్ర పండితుడు ు భాషావేత్త, కవి, గురువు, కులపతి, తాత్త్వికుడు. తెలుగు భాషను శాస్త్రీయంగా విశ్లేషించి దాని మూలాలు, వ్యాకరణం, రూప నిర్మాణం, ధ్వన్యాత్మక స్వరూపం వంటి అంశాలను సునిశితంగా పరిశీలించి తెలుగు భాషా శాస్త్రానికి స్థిరమైన పునాదిని ఏర్పరచిన మహామేధావి. గంటి జోగి సోమయాజి 1900 అక్టోబరు 7న అప్పటి విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, అప్పల నరసింహం. బాల్యంలోనే సంస్కృతం, తెలుగు భాషలపై ఆసక్తి కలిగిన ఆయన విద్యాభ్యాసం విజయనగరం మహారాజా కళాశాలలో సాగింది. 1917–19 మధ్య రసాయన శాస్త్రంలో బీఎస్సీ పూర్తి చేసి, తరువాత 1921లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1926లో తెలుగు, సంస్కృత భాషలలో విద్వాన్ డిగ్రీతో పాటు ఎల్.టి. (లైసెన్షియేట్ ఇన్ టీచింగ్) పూర్తి చేశారు. అదోని ఉన్నత పాఠశాలలో రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా తన వృత్తిని ప్రారంభించిన ఆయన, అక్కడే తన పినతండ్రి గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద సంస్కృతం అభ్యసించారు. సేవలో ఉన్నప్పుడే సంస్కృతంలో ఎం.ఎ. పట్టా పొందడం ఆయనలోని విద్యా తపనకు నిదర్శనం. తరువాత మద్రాసు లోని పచ్చయప్ప కళాశాలలో సంస్కృత ఉపన్యాసకునిగా మూడు సంవత్సరాలు పనిచేశారు. 1933లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు ఉపన్యాసకునిగా నియమితులై, 1963 వరకు విశ్వ విద్యాలయానికి, విద్యార్థి సమాజానికి విశిష్ట సేవలందించారు. సోమయాజి భాషా శాస్త్ర పరిశోధన భాషా అధ్యయన చరిత్రలో మైలురాయి. తెలుగు మాతృభాష అయినా, ఆయన ద్రావిడ భాషలపై విశేష ఆసక్తి కనబరిచి కన్నడంలో విద్వాన్ పట్టా పొంది, తమిళం, మలయాళ భాషలలో కూడా నిష్ణాతులయ్యారు. ఈ భాషల పరస్పర సంబంధం, మూల శబ్ద పరిణామం, ధ్వన్యనుసరణలు వంటి అంశాలను పరిశీలించి ద్రావిడ భాషల మధ్య వారధిగా నిలిచారు. 1947లో రచించిన "ఆంధ్ర భాషా వికాసము" గ్రంథం ఆయన సాహిత్య జీవితపు శిఖరాగ్ర సృష్టి. ఈ గ్రంథంలో తెలుగు భాషా చరిత్రను శాస్త్రీయంగా విశ్లేషించి, ద్రావిడ భాషల మూలాలు, తెలుగు పదాల వ్యుత్పత్తి, భాషా పరిణామ దశలను స్పష్టంగా నిర్ధారించారు. ఇది తెలుగు భాషా పరిశోధకులకు మార్గదర్శక గ్రంథంగా నిలిచింది. భాషా పరిణామాన్ని వేద సంస్కృతం నుండి ఆంధ్ర ప్రాకృతం, ఆంధ్ర అపభ్రంశం, చివరకు ఆధునిక తెలుగు దశకు ఎలా మారిందో ఆయన సవివరంగా వివరించారు. భాషాశాస్త్రంలో ఆయన కృషితో పాటు సాహిత్య రచనల లోనూ ఆయన ప్రతిభ అద్భుతంగా ప్రతిఫలించింది. కవిగా, నవలా రచయితగా, జీవిత చిత్రకర్తగా ఆయన బహుముఖ ప్రతిభ కలిగినవారు. "బసవ చరిత్ర" (1925), "వంశోద్ధారకుడు" (1927), "ధర్మ సామ్రాజ్యము" (1929), "రామచంద్రుని హంపీ యాత్ర" (1930) వంటి గ్రంథాలు ఆయన సాహిత్య



బహుముఖతకు నిదర్శనం. ముఖ్యంగా "రామచంద్రుని హంపీ యాత్ర"లో విజయనగర సామ్రాజ్య వైభవం, ఆధ్యాత్మికత, కళా సంపదను చిత్రీకరించారు. 1948లో వచ్చిన "కొత్త లాంతర్లు" ద్వారా సమాజంలోని మార్పులను సాహిత్య రూపంలో ప్రతిబింబించారు. ఆయన రచించిన "శ్రీ రాధాకృష్ణ ప్రభ" (1970) సంస్కృత పద్యకావ్య రూపంలో భారతదేశం యొక్క మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్రను ప్రస్థావిస్తూ, భారతీయ విద్యాభవనం ద్వారా ప్రచురించబడింది. ఆయన కవిత్వం క్లాసికల్ శైలీ గంభీరతను, ఆధునిక ఆలోచన స్పష్టతను కలిపినది. సంస్కృత కవిత్వంలోని లయ, తాత్త్వికత, తెలుగు పదసంపదలోని మాధుర్యం ఆయన పద్యాల్లో సమన్వితమ య్యాయి. కవిత్వం ద్వారా ఆయన జ్ఞానం, భక్తి, తాత్త్వికత, సౌందర్య భావాలను సమపాళ్లలో వ్యక్తం చేశారు. భాషను ఆయన కేవలం సంభాషణ సాధనంగా కాక, ఆత్మ జ్ఞానానికి వాహనంగా చూశారు. "భాష జీవమయమైన శక్తి ు దానిని సంరక్షించడం మన సాంస్కృతిక కర్తవ్యం" అని ఆయన ఉద్ఘాటించిన మాటలు నేటికీ ప్రాసంగికంగా నిలిచాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆయన భాషాశాస్త్ర విభాగాధి పతిగా, అనంతరం కులపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన పాలనలో విశ్వవిద్యాలయం విద్యా, సాంస్కృతిక రంగాల్లో పునరుజ్జీవం పొందింది. తెలుగు నిఘంటు నిర్మాణానికి, పరిశోధనా ప్రవృత్తుల పెంపుకు ఆయన అందించిన మార్గద ర్శకత్వం విశేషం. ఆయన బోధనలో శిష్యులు పాండిత్యం మాత్రమే కాదు, ఆచరణాత్మక విజ్ఞానాన్ని కూడ సాధిం చేవారు. ఆయనను శిష్యులు "జ్ఞానతపస్వి"గా గౌరవించారు. తెలుగు భాషా శాస్త్రానికి చేసిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం 1975లో ఆయనకు "కళా ప్రపూర్ణ" బిరుదు ప్రదానం చేసింది. ఆయన స్మారకార్థం ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రతి సంవత్సరం "గంటి జోగి సోమయాజి స్మారకోపన్యాసం" నిర్వహించడం ఆయనకు కలిగిన గౌరవస్థాయికి ప్రతీక. 1987 జనవరి 12న ఆయన పరమపదించారు. అయితే ఆయన సృష్టించిన గ్రంథాలు, ఆయన ఆలోచనాత్మక పాఠాలు, ఆయన భాషా విశ్లేషణలు తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వత స్ఫూర్తిదాయక జ్యోతులుగా నిలిచాయి. గంటి జోగి సోమయాజి శాస్త్రం, సాహిత్యం, సంస్కృతి అనే మూడు పరిమాణాలను సమపాళ్లలో మేళవించిన అరుదైన పండితుడు. ఆయన పేరు తెలుగు భాషాభిమానులకు శాశ్వత ప్రేరణ, ఆయన కృషి తెలుగు భాషా శాస్త్రానికి అమూల్య వారసత్వం.



# అనురాధకి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ దుర్గా రాణి




**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సిఈసి) మెంబర్‌గా నియమితులైన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధని మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆమెతో పాటుగా దాసరి అరుణ డేవిడ్ మరియు కాంగ్రేకుల శ్రీను, మొగళ్లమూరు యూత్ తదితరులు ఉన్నారు.

# అర్జీలు పునరావృతం కాకుండా సత్వరమే అధికారులు పరిష్కరించాలి : కలెక్టర్





**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలనుంచి వస్తున్న అర్జీలు పునరావృతం కాకుండా. అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లాస్థాయిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నందు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుని నుండి సుమారుగా 150 అర్జీలను స్వీకరించారు. అధికారులు తమ పరిధిలో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థా యిలో క్షుణ్ణంగా విచారించి నూటికి నూరు శాతం లబ్ది దారుడిని సంతృప్తి పరుస్తూ సరైన ఎండార్స్మెంట్‌తో ఫిర్యాదును ముగించాలన్నారు. ప్రజలు ఇచ్చే అర్జీల పట్ల అధికారులు ఆసత్వం ప్రదర్శించకూడదని, సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అర్జీలను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.సమస్యలు పరిష్కరించకపోతే ప్రజల నుంచి అర్జీలు పునరావృతం అయ్యే అవకాశం ఉందన్నారు. నిబంచనల ప్రకారం అర్జీలు ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రజలకు చేరువగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో నిర్వ హించే వేదికకు అర్జీదారులు రావా లంటే వ్యయ ప్రయాసలకు లోను అవ్వడంతో పాటుగా సమయాన్ని, డబ్బు, వృధా అవుతున్న నేపథ్యంలో సచివాలయ, మండల, డివిజన్ పురపాలక సంఘ స్థాయిలలో ప్రజాశ్రేయస్సు ను కోరుతూ పిజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా స్థాయిలో నివేదించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఇద్దరు వికలాంగులకు సాంకేతిక విద్యాభ్యాసం నిమిత్తం ఉచితంగా లాప్టాప్‌లను విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉచితంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే,మాధవి సమగ్ర శిక్ష ఏపీసి జి.మమ్మీ డిఆర్డిఏ పిడి గాంధీ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం ఏపీఎస్ఆర్టీసీ డిపోకు అరుదైన అవార్డు


CERTIFICATE

SWACHHA ANDHRA AWARDS 2025

DISTRICT LEVEL AWARD

RAMACHANDRAPURAM BUS STATION

KONASEEMA

In recognition of commendable work done towards Swachhata activities under Swarna Andhra - Swachha Andhra Initiatives (SASA)

Award Category

SWACHHA BUS STATIONS

Date: ____ October 2025

Dr. Maheshkumar Ravirala
Collector and District Magistrate, Konaseema



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం ఆర్టీసి డిపోకు జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డు ఎంపిక అయ్యింది. ఈ అవార్డును అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ చేతులు మీదగా రామచంద్రపురం డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్ రావు అవార్డు పురస్కారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కోనసీమ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (డి.పి.టి.ఓ) రాఘవ కుమార్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు. రామచంద్రపురం ఆర్టీసీకి అవార్డు వచ్చిన సందర్భంగా రామచంద్రపురం డిపో మేనేజర్ అయన అభినందించారు. ఈ సందర్భంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపో కార్మిక సోదరుల సమైక్య కృషి,క్రమశిక్షణ మరియు శ్రద్ధతోనే ఈ అవార్డును సాధించగలిగాం అని అన్నారు. రామచంద్రపురం డిపో సిబ్బందికి మరియు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఇది గర్వకారణమైన ఘనతగా నిలిచిందని అయన ఆనందం వ్యక్తం చేశారు.

# కిడ్నీ బాధితునికి గుడ్ సీడ్ ఫౌండేషన్ రూ.15 వేలు ఆర్థిక సాయం




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం. అమలాపురం రూరల్ మండలం బండారు లంక గ్రామానికి చెందిన సరెళ్ల వెంకట ఆనంద్ కు రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు వెంకట ఆనంద్ వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. సోమవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.15 వేలు చెక్‌ను బాధితుడు వెంకట ఆనంద్ కు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు వెంకట ఆనంద్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు, శ్రీను, నేరేడుమిల్లి శ్రీను, నేలపూడి సుగంధ కుమార్, దంగేటి సుబ్బు, గంటా లక్ష్మీ ప్రసాద్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

## అధికారులను ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించిన కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవో పేతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశిం చారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో భక్తులకు ఉత్సవాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తూ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ముందస్తు చర్యలు గైకొనా లన్నారు. ఈనెల 11వ తేదీ 18వ తేదీలు శనివారం సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉన్నదని ఆ స్థాయిలో పార్కింగ్ బందోబస్తు ఏర్పాట్లు రెండు రేవుల వద్ద సెక్యూరిటీ పరంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ నెల 10వ తేదీ శేష వాహన సేవ 11వ తేదీ హంస వాహన సేవ 12వ తేదీ హనుమద్వాహన సేవ 13వ తేదీ సింహ వాహన సేవ 14వ తేదీ గరుడ వాహన సేవ 15వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహన సేవ సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ 16వ తేదీ రాజాధిరాజ అలంకరణతో గజవాహన సేవ 17వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహన సేవ సాయంత్రం అశ్వవాహ న సేవ, 18వ తేదీ చివరి రోజు చక్రస్నానం కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భక్తులకు ఎటువంటి అవసరం లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య వ్యవస్థ కొరకు కార్మికులను అవసరాల మేరకు నియమించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ బస్సుల రాకపోకలు కొరకు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలన్నారు కళావేదిక వరకు బస్సులను నడపాలన్నారు క్యూ లైన్లు భక్తుల దర్శన ఏర్పాట్లపై పటిష్ట చర్యలు గైకొనాల న్నారు. భక్తులు క్యూ లైన్ లలో ఎక్కువ సమయం నిరీక్షించకుండా శీఘ్ర దర్శనం కొరకు ఏర్పాటులు గావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట రాజు, కార్యనిర్వహణా ధికారి నల్లం సూర్య చక్రధర్ రావు, డి.ఎస్.పి మురళీ మోహన్, ఆర్డీవో పి శ్రీకర్, తాసిల్దార్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛతను పోటీ తత్వాన్ని పెంచేందుకు స్వచ్ఛత అవార్డులు నిలుస్తాయి : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వచ్ఛత కార్యక్రమాల్లో అగ్రగామిగా గ్రామాలను నిలపడం, గ్రామాల మధ్య స్వచ్ఛతలో పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రేరణగా స్వచ్ఛత అవార్డులు నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక సత్యనారాయణ గార్డెన్ నందు జిల్లా స్థాయిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రధానోత్సవం 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో వివిధ కేటగిరీల్లో అవార్డులు ప్రధానం చేశారు. స్వచ్ఛత రంగంలో గుర్తింపు పొందిన మునిసి పాలిటీలకు, గ్రామ పంచాయితీలకు, స్కూల్స్, ఆసుపత్రులు, కార్యాలయాలు, రైతు బజార్లు, బస్సు స్టేషన్లు, పారిశుధ్య కార్మికులు స్వయం సహాయక సంఘాలకు అవార్డులు జారీ చేశారన్నారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ, ఘనీభవ ఆర్థిక వ్యవస్థ ప్రోత్సాహం వంటి విధానాలను పురోగమింప చేసేందుకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ అవార్డు విధానాన్ని ప్రత్యేక గుర్తింపుగా రూపొందించి నాగరికత పోటీగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అవార్డుల ఎంపికలో పారదర్శకతను పాటించడానికి, స్వతంత్ర సంస్థల ద్వారా మూల్యాంకనాలు చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛత పారిశుధ్యాన్ని ప్రోత్సహించడం వాటిలో అత్యుత్తమ పనితీరును ప్రదర్శించిన వారికి గుర్తింపు ఇస్తూ ఈ అవార్డులను ప్రధానం చేయడం జరిగిందన్నారు. పోటీ స్పూర్తిని పెంపొందిస్తూ అవార్డులను బహుకరించడం జరిగిందన్నారు. స్వచ్ఛత, పారిశుధ్యం, మరియు పర్యావరణ పరిరక్షణ విషయంలో ఆరోగ్యకరమైన పోటీని సృష్టించడానికి ఈ అవార్డులను అందిస్తున్నారన్నారు. అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూచెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ నిషేధం, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలలో అత్యుత్తమ కృషి చేసిన వారిని, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులను స్వచ్ఛతా యోధులు గ్రీన్ అంబాసిడర్లను స్వయం సహాయక సంఘాలను సత్కరించడం. స్వచ్ఛతను కేవలం ప్రభుత్వ కార్యక్ర మంగా కాకుండా, ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యం కావాల్సిన జీవన విధానంగా మార్చడానికి ప్రజల్లో అవగాహన కల్పించడం వారిని ప్రేరేపించడం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల తరహాలోనే జిల్లా స్థాయిలో ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, స్వచ్ఛత ప్రమాణాలను పెంచడం, తద్వారా జిల్లాను పరిశుభ్రమైన, పచ్చని మరియు ఆరోగ్యకరమైన జిల్లాగా తీర్చి దిద్దాలన్నారు. స్థానికమున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ మాట్లాడు తూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు స్వచ్ఛ ఆంధ్ర మిషన్‌కు మరింత జవాబు దారీతనం పారదర్శ. ప్రేరణ ఇవ్వడానికి ఉద్దేశించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే.మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, సిపిఓ మురళీకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



### ఉప్పునీటి బోర్లు తొలగించి

# వరి పంట పొలాలను కాపాడాలి..

### జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఉప్పునీటి బోర్లతో రొయ్యల సాగు చేసి వరి పంట పొలాలకు నష్టం చేస్తున్నారని, ఉప్పునీటి బోర్లను తొలగించాలని రైతులు సోమవారం ఫిర్యాదు చేశారు. 2018 ఉమ్మడి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసాము అప్పుడే నుండి ప్రతివారం స్పందనలో ఉప్పునీటి బోర్లను తొలగించాలని ఫిర్యాదులు చేస్తున్నాము కానీ అధికారులు వచ్చి సాగు పరిశీలించి వెళ్ళిపోతున్నారు, అధికారులు మామూలు తీసుకుని ఆక్వా రైతులకు సపోర్టు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. మత్స్య శాఖ అభివృద్ధి అధికారి వరి పంట రైతులకు న్యాయం చేయడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని రైతులు నాగ బత్తుల గణపతి రావు, నాగ బత్తుల వెంకటేశ్వరావు, వడ్డీ అర్జున్ రావు, ఉడుము రామకృష్ణ, తదితరులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం టి.ఎన్.టి.యు.సి. ఆధ్వర్యంలో ఆటోవాలాకు 15 వేల రూపాయలు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అమలాపురం గడియారం సెంటర్లో పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆనందరావు, మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు లు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరీ, కంచిపల్లి అబ్బులు బోనం సత్తిబాబు కంచిపల్లి అబ్బులు బోనం సత్తిబాబు బొర్రా ఈశ్వరరావు, కుసుమ సూర్యమోహన్, వల వల శివ రావు, పట్నాల రమణ పలువురు నేతలు పాల్గొన్నారు.

# 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 31 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ కి మరియు అడిషనల్ ఎస్పిపివిఆర్‌పిబి ప్రసాద్‌కి విన్నవించుకున్నారు.

# దసరా ముగింపు వేడుకలుగా భారీ అన్నసమారాధన

### రాయవరం, రాజరాజేశ్వరి కాలనీలో అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

### శ్రీ దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో మహోత్సవ కార్యక్రమాలు





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల, రాజరాజేశ్వరి కాలనీ నందు దశరా మహోత్సవాల ముగింపు కార్యక్రమాలను పురస్కరించుకుని శ్రీ దుర్గాదేవి కమిటీ వారి ఆధ్వర్యంలో భారీ అన్న వితరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన దశరా నవరాత్రి ఉత్సవాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలతో అమ్మవారిని ఆరాధించి, అక్టోబర్ 02 విజయ దశమి రోజున భారీ మేళతాళాల మధ్య అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకలలో ముగింపు కార్యక్రమంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్ని వితరణ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి రాయవరం పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాదేవి కమిటీ యూత్ సభ్యులు, పెద్దలు,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'రంగరాయ'లో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటుకు చర్యలు

## కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత ఉన్న కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత పార్లమెంట్ సమావేశాల్లో కాకినాడ జిజిహెచ్ ను ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకంలో చేర్చి అభివృద్ధి చేయాలని కోరగా, ఈ పథకం ద్వారా కేవలం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అభివృద్ధి పనులు మాత్రమే ఆర్థిక సహాయం అందజేస్తామని కేంద్రం స్పష్టం చేసిందన్నారు, దీనికనుగుణంగా కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీని పిఎంఎస్ఎస్ పథకంలో చేర్చి 330 పడకల సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా గార్ని కలిసి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. ఆర్ఎంసిలో ప్రతి యేటా 250 మంది ఎంబిబిఎస్, 203 మంది పీజీ, 10 మంది సూపర్ స్పెషాలిటీ నిపుణులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు, అయితే ప్రత్యేకంగా సూపర్ స్పెషాలిటీ బ్లాకు లేకపోవడం వల్ల జనరల్ మెడిసిన్, సర్జరీ విభాగాలపై భారం పడుతుందన్నారు. కార్డియాలజీ, న్యూరో సర్జరీ, ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ మరియు క్రిటికల్ కేర్ విభాగాలతో కూడిన 330 పడకల సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు కాకినాడ గవర్నమెంట్ ఐటిఐ ఆవరణలో 3.24 ఎకరాలు, కేన్సర్ సెంటర్ కు 0.30 ఎకరాలు కేటాయించినట్లు కేంద్రమంత్రి కి వివరించినట్లు తెలిపారు. ప్రతియేటా 8 లక్షలకు పైగా ఓపి, 71 వేలు ఐపీ కేసులు, 50 వేలకు పైగా సర్జరీలు జరుగుతున్న ఆసుపత్రికి అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం జరిగితే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పీజీ సూపర్ స్పెషాలిటీ కోర్సులకు అర్హత లభిస్తుందని, త్వరితగతిన పిఎంఎస్ఎస్ ద్వారా సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి జెపి నడ్డాను కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి కొనుగోలు శక్తి పెరుగుతుంది

## ప్రత్తిపాడకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో వస్తు, సేవల పన్నులు (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్-జీఎస్టీ) తగ్గినందు వల్ల వస్తు, సేవల పన్నులు, ధరలు గణనీయంగా తగ్గి ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగు తుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. కొనుగోలు శక్తి పెరిగి నందువల్ల ప్రజలు కూడా వారి అవసరాలకు సరిపడినన్ని వస్తు, సేవలను ఎక్కువగా కొనుగోలు చేస్తారనీ, దరిమిలా విక్రేతలు, క్రయదారులు ఉభయులకూ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రతిపాడు మండలం వొమ్మంగి గ్రామంలో జీఎస్టీ 2.0 నూతన స్లాబ్ విధానంపై ప్రజల అవగాహన కొరకు సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కూటమి పార్టీల శ్రేణులు, నేతలతో కలిసి నిర్వహించిన ఈ ఇంటింటి ప్రచారంలో కరపత్రాలు పంచుతూ నూతన జిఎస్టి 2.0 ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. జిఎస్టి తగ్గింపు అంతిమంగా వ్యాపారులు, కొనుగోలుదారులకు ప్రయోజనకరం, అన్నారు. జీఎస్టీని 28% నుండి 18 శాతానికి, 18 శాతం నుండి ఐదు శాతానికి తగ్గించడం వల్ల ప్రతీ కుటుంబానికి నెలకు రూ. 15,000 ఖర్చు తగ్గుతుందని, కావున ప్రతి ఒక్కరూ జీఎస్టీ నూతన విధానం వల్ల కలిగే ప్రయోజనాలు అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నూతన జిఎస్టి విధానం ద్వారా రైతులు, వినియోగదారులు, వ్యాపారులు ఇలా ప్రతి రంగం వారు లబ్ధి పొందుతారని, వ్యాపార రంగం అభివృద్ధి చెంది దేశ ఆర్థిక రంగం అభివృద్ధికి దారి తీస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ప్రచారంలో ప్రతి ఒక్కరు నూతన జీఎస్టీ విధానం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడంతో వారికి ప్రతిగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

**సిఎంఆర్.ఎఫ్. రూ 21,28,470 చెక్కుల పంపిణీ**

సకాలంలో వైద్యం పొందడంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 27 మంది లబ్ధిదారుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్.ఎఫ్.) నుంచి రూ. 21,28,470 మంజూర్వగా వీటి నమూనా చెక్కులను ఎమ్మెల్యే సత్యప్రభ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాల అనారోగ్య బాధితులకు ఈ సిఎంఆర్.ఎఫ్.నిధి ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టి, సేవాభావం వలన ఎన్నో కుటుంబాలు తిరిగి ఆశతో పునరుజ్జీవనంతో ముందుకు కొనసాగు తున్నాయని చెప్పారు. ప్రజల ఆరోగ్యం, సంతోషం కోసం కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో జీవించేందుకు అవసరమైన సహాయాన్ని అందించడానికి ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తన హామీని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాల్లో లబ్ధిదారులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వన్యప్రాణులు, అటవీ సంరక్షణ సామాజిక బాధ్యత

## వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు : శంఖవరం ఎస్.ఎఫ్.ఓ. జి.నాగేశ్వరరావు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వన్యప్రాణులు, అడవులు కూడా జాతీయ సంపదేనని, వన్యప్రాణులు, అడవులు సంరక్షణ మనందరి బాధ్యతని శంఖవరం మండల అటవీశాఖ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అడవులనూ, వాటిలోని వైవిధ్యమైన అరుదైన వృక్ష జాతిని కాపాడడం, జంతులను సంరక్షించడం సామాజిక బాధ్యత అన్నారు. జీవ వైవిద్యం ఆవశ్యకతను అందరూ తెలుసు కోవాలని ముఖ్యంగా విద్యార్థులు అందరూ వన్యప్రాణులు, అటవీ సంరక్షణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని నాగేశ్వరరావు వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం అటవీశాఖ రేంజ్ పరిధిలో శంఖవరం మండలం కొంతంగి కొత్తూరులోని మండల ప్రజా పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో శంఖవరం సెక్షన్ అటవీశాఖ "వన్యప్రాణుల సంరక్షణ - మనందరి బాధ్యత" పేరుతో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మండల అటవీశాఖ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు మాట్లాడారు. జీవజాతులు అంతరించిపోతే ప్రకృతిలోని జీవుల మధ్య సమతుల్యత లోపించి మిగతా జీవ జాతులు కూడా అంతరించే ప్రమాదం ఉన్నది. దీంతో మానవజాతి మనుగడ కూడా ప్రమాదంలో పడిపోతుందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఇంకా సృష్టిలో వన్యప్రాణుల ఆవశ్యకత, వాటి సంరక్షణ, వన్య ప్రాణులతో పర్యావరణ సమతుల్యత, అంతరించి పోతున్న వన్యప్రాణి జాతుల వల్ల మానవ మనుగడకు పొంచి ఉన్న ప్రమాదాలు, ఈ ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త చర్యగా వన్యప్రాణులు, అడవుల సంరక్షణ ఒక్కటే శరణ్యమని విద్యార్థులకు వివరించారు. భారత దేశంలో వన్యప్రాణి సంరక్షణకు కేంద ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని రూపొందించింది. దీని ప్రకారం వన్యప్రాణులను వేటాడడం తీవ్ర నేరమనీ, అందుకు అటవీశాఖ చట్టాల ప్రకారం కఠిన చర్యలు, శిక్షలూ కూడా ఉన్నాయని శంఖవరం మండల అటవీశాఖ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు హెచ్చరించారు. అనంతరం "వన్యప్రాణుల సంరక్షణ - మనందరి బాధ్యత" అనే అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ ప్రత్యేకంగా రూపొందించి, ముద్రించిన ప్రచార కరపత్రాలను అటవీశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా ఆవిష్కరించి ప్రదర్శించారు. దీనికి ఒక రోజు ముందుగా పర్యావరణం, అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అనే అంశాలపై పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థి విజేతలకు చిన్నపాటి ప్రోత్సాహక బహుమతుల్ని శంఖవరం అటవీశాఖ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు, ఆయన సిబ్బంది బహుకరించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి రమణ, అటవీ శాఖ సిబ్బంది బూరమ్మ, లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకినాడ జిజిహెచ్‌లో లంచం ఇవ్వనిదే మంచం ఇవ్వరు..



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సామాన్యులకు కాదు ఇది ధనవంతులకేనా అన్నట్టుగా ఉందని, కాకినాడ స్వామి నగర్ కి చెందిన కె, వీరలక్ష్మి అనే మహిళా తెలియజేసింది. ఐదు నెలల క్రితం అధిక రక్తస్రామవుతుందని చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తే లూప్ ఏసి పంపించారని, మళ్లీ మూడు నెలల క్రితం రక్తస్రావం అవటంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చానని ఏమి లేదు అని చెప్పి పంపించారని, కానీ బయట ప్రైవేటు వైద్యశాలలో టెస్టులు చేయించడంతో ఏదో గడ్డలా ఉందని వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పారని, మళ్లీ కాకినాడ ప్రభుత్వాసుపత్రికి వస్తే 25 రోజులుగా హాస్పిటల్ చుట్టూ తిప్పుకుంటూ నాలుగు రోజుల క్రితమే ఆపరేషన్ చేశారని తెలియజేశారు. ఆపరేషన్ చేయించుకున్నప్పటి నుండి తమకు నరకం చూపిస్తున్నారని, ఏ పని చేయాలన్న ఏ టెస్ట్ చేయాలన్నా డబ్బులు అధికంగా డిమాండ్ చేస్తున్నారని, నిన్న రాత్రి నరాల్లో ఇంజక్షన్ గట్టిగా పొడిచారని రక్తం పోతుంటే దూది అడిగిన ఆసుపత్రిలో దూది లేదని సమాధానం ఇచ్చారని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మీడియాకు తెలియజేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో లంచం ఇవ్వందే మంచం ఇవ్వరని ఏ పని చేయాలన్నా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, పేషెంట్లను పురుగులు కంటే దారుణంగా చూస్తున్నారని, రూరల్ ఎమ్మెల్యే నానాజీ ఎలక్షన్ కి ముందు చేసిన వాగ్దానాలకు సామాన్య ప్రభుత్వ ఆసుపత్రి తూట్లు పొడుస్తుందని, ఎమ్మెల్యే వెంటనే స్పందించి పేదలకు న్యాయం చేయాలని, బాధితురాలి బంధువులు తెలియజేశారు.

# నేటికి 1011వ రోజు అభాగ్యులకు అన్నదానం

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలో లయన్స్ క్లబ్ సేవలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందుతున్నాయి. సోమవారం నాటికి 1011 రోజులు నుండి నిరంతరం అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తాళ్ళరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ బిళ్ళకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, లయన్స్ క్లబ్ ద్వారా కొందరు దిక్కులేని ఆహ్వానిలకు గృహాలు సైతం నిర్మించి ఇస్తున్నామని అన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా ఎందరో దాతలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.

# వడ్డి ఏడుకొండలు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలానికి చెందిన దళిత ఉద్యమ నేత విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వి ఏడుకొండలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలో దళిత ఉద్యమ నేతగా మంచి పేరున్న వ్యక్తిగా ఏడుకొండలు ఉన్నారు. తాళ్ళరేవు మండలానికి చెందిన ప్రముఖులు నాయకులుఏడుకొండలు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్, కూటమి నాయకులు, మండల దళిత సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.

స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛఆంధ్రా ఉద్యమాన్ని

# నిత్య జీవన సరళిగా నిరంతరం కొనసాగించాలి : కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం సాయంత్రం స్థానిక రాజాట్యాంక్ సమీపంలోని గోదావరి కళాక్షేత్రం ఆడిటోరియంలో కాకినాడ జిల్లా స్థాయి స్వచ్ఛా ఆంధ్రా-2025 అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్, పంచాయితీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిధిగాను, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన విశిష్ట అతిధులుగా హాజరై వివిధ కేటగిరిల క్రింద ప్రమాణిక సూచికల సాధనలో విశిష్ట ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన సంస్థలు, శాఖలు, వ్యక్తులకు స్వచ్చాంధ్ర 2025 అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాకినాడ జిల్లా రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా స్థాయిలో 15 కేటగిరిలలో 50 అవార్డులు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు అంకితభావం, పోటీతత్వంతో కృషి చేసిన వారందరినీ ఆయన అభినందించారు. స్వచ్చతా లక్ష్యాల సాధనకు కృషి చేసిన వారిని అభినందిస్తూ స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో మరింత మంది చురుకుగా పాల్గోనేందుకు స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏటా నిర్వహిస్తోందన్నారు. ఈ సంవత్సరం సాధించిన అవారుల స్పూర్తితో వచ్చే సంవత్సరం మరిన్ని ఎక్కువ అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంధ సంస్థలను జిల్లా కలెక్టర్ కోరారు. విశిష్ట అతిధి కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ స్వచ్ఛ వాతావరణంలో వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, ఆరోగ్యమే వెలలేని భాగ్యమని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం గత జనవరి నెల నుండి ప్రతి 3వ శనివారం రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ఉద్యమంలా నిర్వహిస్తోందన్నారు. స్వచ్ఛ సమాజ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన మాట్లాడుతూ స్వచ్ఛత, పరిశుభ్రతల్లో దైవత్వం ప్రతిబింబిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో కాకినాడ నగరం మంచి ర్యాంకులు సాధిస్తోందన్నారు. అనంతరం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కేటగిరిలో అవార్డు అందుకున్న ఎలైట్ ఇన్స్ట్రుమెంట్స్ సంస్థను, స్వచ్ఛ రెసిడెన్సియల్ స్కూల్ కేటగిరిలో అవార్డు అందుకున్న డా.బిఆర్ అంబేద్కర్ గురుకులం (బా), వెంకటాపురం లను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి 15 కేటగిరీ లలో 50 జిల్లా స్థాయి అవార్డులకు ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ అవార్డులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓడా.జె.నరశింహనాయక్, డిఈఓ పి.రమేష్, ఆయూష్ వైద్యాధికారిడా.ఆలీ, మెప్మా పిడి ప్రియంవద, జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.శీనివాసరావు, కాకినాడ ఎడిసి సుధాకర్, ఎంహెచ్ఓ డా.పృధ్వి, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల వేదికలో

# 52 ఫిర్యాదుల స్వీకరణ

## సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాలు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్.ఐపీఎస్ మొత్తం 52 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు -15, కుటుంబ కలహాలు - 17, ఇతర విభాగాలకు చెందినవి - 20గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్..ఐపీఎస్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలిఅని సూచించారు.ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ గారు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్

# జిల్లా అధ్యక్షుడిగా పాలిక నరసింహమూర్తి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ (అప్సా) అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా కాకినాడ మూర్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ పాలిక నరసింహమూర్తి ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోటకూర వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ నియామక ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవాడలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు ప్రధాన అతిథిగా పాల్గొని కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు పాలిక నరసింహమూర్తికి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘన సత్కారం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుంచి వచ్చిన ప్రైవేట్ స్కూల్‌ల కరస్పాండెంట్లు, ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఈ సమారంభంలో శ్రీ గీతం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ బి.ఎస్.పి. చౌదరిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాష్ట్ర కమిటీ ఎంపిక చేసింది. రాష్ట్ర నాయకత్వం కొత్తగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో అద్భుతమైన సేవలందించాలని ఆకాంక్షించింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాలిక నరసింహమూర్తి మాట్లాడుతూ, "అప్సా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. సంఘంలో ఏ సభ్యుడికి ఇబ్బందులు ఎదురైనా వారికి అండగా నిలుస్తాను," అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు.తన ఎంపికకు సహకరించి ప్రోత్సహించిన రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సుందర రామశర్మతో పాటు అన్ని రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ప్రతినిధులు, మరియు అనేక మంది విద్యా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యా బాలమందిర్ ఉపాధ్యాయుడుకి
# గురుబ్రహ్మ అవార్డు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ ఉపాధ్యాయుడు కుసుమ సుధాకర్ గత పది సంవత్సరాలుగా విద్యా బాల మందిర్ హైస్కూలులో గణిత ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. వీరికి రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ సంస్థ వారు "గురు బ్రహ్మ" అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డును ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం ఆనంద్ రిజెన్సీ ఫంక్షన్ హాలు నందు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థలు డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి, సత్యం కంప్యూటర్స్ వైస్ చైర్మన్ పి.నాగరాజు, యన్‌యస్‌ఐ ఎల్.నరసింహ రీజనల్ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ రాజమహేంద్రవరం, డాక్టర్ పి.విజయ్ భాస్కర్ చేతులమీదుగా అవార్డు, మేమెంటో, మెడల్ అందుకున్నారని కరస్పాండెంట్ ఆర్.అనురాధ తెలిపారు. ఈరోజు పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయ దబ్బెలు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్ని సుధాకరని అభినందనలతో ముంచెత్తారు.

# అక్టోబర్ 14న ఉచిత మెగా వైద్యశిబిరం

### కేబుల్ ఆపరేటర్ల కుటుంబ సభ్యులకు, రాజమండ్రి ప్రెస్ క్లబ్ సభ్యులకు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు,బిసిఎన్, సిసిసి చానల్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 14న కేబుల్ ఆపరేటర్లు, వారి కుటుంబ సభ్యులు, రాజమండ్రి ప్రెస్ క్లబ్ సభ్యులకు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు తెలియజేశారు. రాజమహేంద్రవరంలోని వై జంక్షన్లో గల ఆనంరోటరీ హాలులో ఉదయం 9.30 గంటలకు వైద్యశిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈశిబిరంలో గ్యాస్ట్రిక్ సమస్యలు, లివర్ సంబంధిత సమస్యలకు సంబంధించి వైద్యసేవలు పొందవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీ యశోదా ఆసుపత్రి సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ కెవిస్ సోమశేఖర్ రావు ఈశిబిరంలో వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. అవసరమైన వారికి ఫైబ్రోస్కాన్, హెపటైటిస్-బి, సి పరీక్షలు చేస్తారని వెల్లడించారు. శిబిరానికి హాజరయ్యే వారికి అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ సోమశేఖర్ రావు మీడియా సమావేశంలో పాల్గొంటారని కొండలరావు వెల్లడించారు. వైద్యసేవలు అవసరమైన వారు అక్టోబర్ 12వ తేదీలోగా తమ పేర్లు దానవాయిపేట, మద్దూరి బిల్డింగ్స్ లోని సిసిసి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యశిబిరానికి హాజరయ్యే వారు ఖాళీ కడుపుతో రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు బి.వెంకట్‌ను 8978555312 నెంబర్‌లకు సంప్రదించాలని కొండలరావు విజ్ఞప్తి చేశారు.

**గమనిక :** ఈనెల 14వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుంది. వైద్య పరీక్షలు ముందుగా రాజమండ్రి సీసీసీ ఛానల్ ఆఫీసులో అయినా సరే... లేదా 8978555312 ఈ ఫోన్ నెంబర్ ద్వారా పేర్లను. తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి. ఈ వైద్య శిబిరము కేవలం కేబుల్ ఆపరేటర్లకు, వారి కుటుంబ సభ్యులకు, టెక్నికల్ సిబ్బందికి, మీడియా మిత్రులకు మాత్రమే.... మరిన్ని వివరాలకు ఈఫోన్ నెంబర్లు.. 9154172491, 7702163555 సంప్రదించవలెను.

## మానవీయ వృద్ధాశ్రమానికి
# నూతన భవనాల నిర్మాణానికి దాతలు సహకరించాలి

- ← సొంత స్థలంలోకి వృద్ధాశ్రమంమార్చడమైనది
- ← విరాళాలు ఇచ్చిన దాతలు సూచించిన తమ తల్లిదండ్రులు బంధువులు పేర్లును నూతన భవనాలకు పెట్టబడును
- ← నగదు వస్తువులు నిర్మాణ సామాగ్రి ఫర్నిచర్ తదితర వస్తురూపంలో విరాళాలు స్వీకరించబడును
- ← మానవీయ అనాధ వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు తానేటి శ్రీనివాస్







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత పది సంవత్సరాల కాలంగా దాతల సహకారంతో రాజమండ్రి రూరల్ నామవరం, పెట్రోల్ బంక్ వద్ద నిర్వహిస్తున్న మానవీయ,అనాథ, వికలాంగుల వృద్ధాశ్రమం ను పాత నామవరం వి.ఎస్ మహల్ వెనుక మట్టి రోడ్డు జీడి పిక్కల ఫ్యాక్టరీ ప్రక్కకు ఆశ్రమానికి తరలించడం జరిగిందని మానవీయ అనాథ, వికలాంగుల వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు తానేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. 60 మంది వృద్ధులు, వికలాంగులు అనాథలతో నిర్వహించే వృద్ధాశ్రమాన్ని సువిశాల ప్రాంగణంలో వృద్ధులు నివసించేందుకు అన్ని రకాల సౌకర్యాలతో శాశ్వత భవనం, టాయిలెట్లు, వంటశాల, తదితర అన్ని రకాల సౌకర్యాలు భవనాలు నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. వృద్ధాశ్రమం భవన నిర్మాణాలకు దాతలు తమకు తోచిన విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు. నగదు, వస్తువులు, నిర్మాణ సామాగ్రి, ఫర్నిచర్, వృద్ధులు వినియోగించే మంచాలు, కుర్చీలు, ఇతర ఏ వస్తువులు అయినా విరాళాలుగా దాతలు ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. దాతలు పుట్టినరోజులు, పెళ్లి రోజులు, ఇతర శుభకార్యాలు తమ వృద్ధ ఆశ్రమంలో నిర్వహించి వృద్ధులను ఆదుకోవాలని కోరారు. విరాళాలు ఇచ్చిన దాతలు సూచించిన తమ తల్లిదండ్రులు, బంధువులు, పేర్లును నూతన భవనాలకు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మానవీయ్య వృద్ధాశ్రమం భవనాలు నిర్మించే స్థలాన్ని ఆయన చూపించారు. తమకు తోచిన విరాళాలను దాతలు ఫోన్ పే నెంబర్ 9493191238 నంబర్‌కు వేయవచ్చునని తెలిపారు.

**చిరునామా :** తానేటి శ్రీనివాస్, మానవీయ వృద్ధాశ్రమం,వ్యవస్థాపకులు (మానవీయ ఐక్య సేవా అసోసియేషన్),వి.ఎస్ మహల్ వెనుక ,జిడిపిక్కల ఫ్యాక్టరీ రోడ్,పాత నామవరం రాజమండ్రి రూరల్. సహాయం చేసే దాతలు సెల్ నెంబర్ 949319 1238.సంప్రదించగలరు.

# ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్‌గా తురకల నిర్మల నియామకం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా నియమితులైన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకురాలు తురకల నిర్మల సోమవారం ఉదయం తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి శాలువతో సత్కరించడం జరిగింది. కాగా తనకు ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకునకు డైరెక్టర్ గా అవకాశం కల్పించి నందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కి,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకి, బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావుకి తురకలనిర్మల కృతజ్ఞతలు తెలిపారు.

## బాబురావు మృతిపై
# కలెక్టర్ దర్యాప్తు చేయించాలి : జక్కంపూడి

### కోరుకొండ పిహెచ్‌సి వద్ద ధర్నా





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** గాదరాడ గ్రామానికి చెందిన సుంకర బాబురావు గత నెల 30వ తేదీన కాము కాటుకు గురికాగా కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందినట్లు మృతిని బంధువులు వాపోతున్నారని దీనిపై కలెక్టర్ విచారణ చేపట్టాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా ప్రభుత్వాన్ని అన్నారు. సోమవారం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద పాము కాటు మృతుడు బంధువర్గం ధర్నాకు దిగారు. అనంతరం జక్కంపూడి రాజా సంఘటన స్థలానికి విచ్చేసి బాధితులను పరామర్శించారు. బాబురావు మృతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు జ్ఞానచంద్రతో మాట్లాడి బాబురావు మృతిపై కలెక్టర్ కు తెలియజేసి, దీనిపై పూర్తి దర్యాప్తు చేయిస్తానని బాధితులకు తెలిపారు. అనంతరం వైద్యులు జ్ఞానచంద్రను వివరణ కోరగా రామారావుకు పాము కలవడంతో బైక్ పై పిహెచ్సికి తీసుకు వచ్చారని, వచ్చింది వెంటనే ప్రథమ చికిత్సతో పాటు పాము కాటు ముందు ఇచ్చిన వెంటనే అంబులెన్సో మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్ పై రాజమహేంద్రవరం తీసుకువెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబసభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మాభూమిని మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారని
# వృద్ధుడు ఆందోళన..

### భూకబ్జాదారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాకు చెందిన భూమిని మరో వ్యక్తి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారంటూ వృద్ధుడు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం రాజమహేంద్రవరం కలెక్టర్ కార్యాలయం వద్ద కవల గొయ్యి గ్రామానికి చెందిన కడియాల సన్యాసిరావు విలేకరులతో మాట్లాడుతూ తాను మందపల్లిరాజు అను వ్యక్తి నుండి అర ఎకరం భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు.నా భూమి కి సంబంధించి పాస్ బుక్ నెం. 1322 తన ఉందని తెలిపారు. తన పాస్ బుక్ నెం. 2125 గత ప్రభుత్వంలో రైతు భరోసా కూడా వచ్చిందని అన్నారు. ఆ భూమిపై 2017సం.లో రాజమహేంద్రవరం ఇన్నీసుపేట బ్రాంచ్ ఆంధ్రాబ్యాంక్, లో రూ 10 లక్షలు లోను తీసుకున్నట్లు ఇప్పటికీ బాకీ ఉన్నట్లు తెలిపారు.పాస్ బుక్ నెం 21-25 అను నాకు గల 0,50 ఎకరం భూమియొక్క పాస్ బుక్కులను నాకు తెలియకుండా రద్దుచేసి వేరొకరి పేరుతో పాసు బుక్కులను ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక ప్రభుత్వ బ్యాంకులో లోన్ లో ఉన్న ఈ భూమిపై ఇన్ని సంవత్సరాలుగా రైతు భరోసా వస్తున్న భూమిపై.. నాకు తెలియకుండా అధికారులు వేరొకరికి పాస్ బుక్కులు ఇవ్వడం దారుణమని అన్నారు. తన భూమిని సచివాలయం, రాజానగరం రెవెన్యూ అధికారులు కుమ్మక్కై భూ కబ్జాదారుడైన నాగేశ్వరావు తో నా భూమి కాజేయడానికి కుట్ర చేశారని ఆరోపించారు. ఆ భూమిని ఎవరికి విక్రయించ లేదని తెలిపారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంలో తన అకౌంట్ లో నగదు పడలేదని, ఎందుకు రైతు భరోసా నగదు పడలేదని సచివాలయంలో అడగగా, నేడు రేపు అంటూ, ఎవరో అధికారి లేరంటూ వారం రోజులు తిప్పారని వివరించారు. తన పేరుతో ఉన్న పట్టాదారు పాసుబుక్కులు నాకుతెలియకుండా.. ఎప్పటి నుండో మాభూమి కాజేసే ప్రయత్నాలు చేస్తున్న పి.నాగేశ్వరరావు అనే భూ కబ్జాదారుడి పేరుతో పాస్ బుక్కులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమి మరొకరి పేరుతో ఉందని పది రోజులక్రితం తెలిసిందని అన్నారు. భారీ ఎత్తున డబ్బులు తీసుకొని సచివాలయ సిబ్బంది, రాజానగరం రెవెన్యూ అధికారులు పాస్ బుక్కులు జారీ చేశారని అన్నారు.ఈ అన్యాయం న్యాయ విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు.తన భూమిపై హక్కులు పాస్ బుక్ తనకు ఇప్పించాలని, భూ కబ్జాదారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వెలగపల్లి, గుంపెన్నపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మించాలి

### ఐటీడీఏ పీఓకి వినతి పత్రం అందించిన ఆదివాసీ నాయకులు



**దేవిపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** వెలగపల్లి, గుంపెన్నపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్ద కాలువకు తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో బి.స్మరన్ రాజ్‌కి వినతి పత్రం ఇచ్చామని లక్ష్మీపురం గ్రామస్తులు మరియు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం గ్రామస్తులు ఇరప పండు,మాజీ సర్పంచ్ కోసు లచ్చన్న దొర (అచ్చిబాబు) మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, వి.రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వెలగపల్లి, గుంపెన్నపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో దేవీపట్నం మండలంలోని (1)డిఎన్ పాలెం, (2)పాము గండి (3)వి.రామన్న పాలెం (4) చొప్ప కొండ (5) తున్నూరు గ్రామ పంచాయతీల పరిధిలోని సుమారు పదివేల మంది ప్రజలు దేవీపట్నం మండల కేంద్రానికి ఆఫీసుల పని నిమిత్తం వెళ్లాలంటే సుమారు 78 కిలోమీటర్లు ప్రయాణం చేసి వెళ్ళవలసి ఉంటుందన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మించడంతో ఈ సీతపల్లి వాగు గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు,వృద్ధులు దాటాలంటే ప్రాణాలను పణంగా పెట్టి దాటవలసి ఉంటుందన్నారు. గతంలో ఈ సీతపల్లి వాగు దాటే సమయంలో చాలామంది కొట్టుపోయి చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. వెలగపల్లి గుంపెన్నపల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఈ సీతపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించడం వలన 25 కిలోమీటర్లు దూరంలో ఉన్న దేవీ పట్నం మండల కేంద్రం దగ్గర అవుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా మా లక్ష్మీపురం గుంపెన్నపల్లి గ్రామాలలో ప్రజలకు అనారోగ్యం గురైతే డోలుమోతలు ద్వారా ఈ సీతపల్లి వాగు దాటవలసిందే తప్ప అంబులెన్స్ మా గ్రామానికి వచ్చే పరిస్థితి లేదన్నారు. మా గ్రామాలకు అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు రావాలన్న తప్పనిసరిగా వెలగపల్లి గుంపెన్న పల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి వాగు దాటాల్సిందే అన్నారు. మా గ్రామలలో ఉన్న గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధుల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెలగపల్లి గుంపెన్నపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి పెద్ద వాగుకు తక్షణమే డిమాండ్ చేశారు. అలాగే లక్ష్మీపురం గ్రామం నుండి కన్నారం గ్రామాల మధ్య ఉన్న ఐదు కిలోమీటర్ల రోడ్డుకు ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చి బీటీ రోడ్డు వేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోండ్ల చిన్న కొండారెడ్డి, లక్ష్మీపురం, గుంపెన్నపల్లి, వెలగపల్లి, పాము గండి గ్రామస్తులు మొదలైన వారు పాల్గొన్నారు.



## నిరుపేదల భూములను
# కాజేసిన భూకబ్జాదారులు

### ప్రభుత్వం ఇచ్చిన 11 ఎకరాల దళితుల భూములు కబ్జా చేసి విక్రయం
### కబ్జాదారుల నుంచి తమ భూములు తమకు అప్పగించాలని దళితులు డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దళితులకు ప్రభుత్వం ఇచ్చిన 11ఎకరాల.33 సెంట్ల భూములను కబ్జా చేసి మరో వ్యక్తికి విక్రయించారని తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం భీమలు గ్రామానికి చెందిన బాధితులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భీమోలు గ్రామానికి చెందిన ప్రత్తిపాటి పోలయ్య, గొర్రిపాటి బాలకృష్ణ, వేములూరి సత్తియ్య, మల్లిపూడి ఏసియా, పెనుమాక చిన వెంకన్న తదితరులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాలపురం మండలం భీమోలు గ్రామంలో సర్వే నెంబరు:320/పిలో 1973 ఏపీ భూసంస్కరణల చట్టం క్రింద (వ్యవసాయ కమతములపై గరిష్ట పరిమితి)చట్టం క్రింద భూములను 11మంది దళితులకు 1971లో ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. నిరుపేదలను గుర్తించి సుమారు 11మంది దళితులకు సర్వేసం: 320/పిలో ఒక్కొక్కరికీ య:1.3సెంట్లు చొప్పున కేటాయించారని వివరించారు. గత 50సంవత్సరాలుగా మా ఆధీనంలో ఉన్న భూమిని తమ గ్రామంలోని కొంత మంది పెద్దలు గత నాలుగు నెలల క్రితం మాకు ఇచ్చిన పట్టాలను రద్దు చేసి, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు వేరే వ్యక్తికి ఆన్ లైన్ లో అమ్మకాలు సాగించారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మేము మాకు చెందిన పొలంలోకి వెళ్లి చూడగా అక్కడ ఇనుము ఫిన్సింగ్ వేసిఉందని అన్నారు. అక్కడ మాకు సమాధానం చెప్పకపోగా మీగ్రామంలోని పెద్దలు మాకు పొలం రిజిస్ట్రేషన్ చేశారని. వారిని అడగండి అంటూ మాపై దౌర్జన్యం చేశారని వివరించారు. భూమి హక్కుదారులమైన తకు తెలియకుండా సర్వే నెం. 320/సిలో ఉన్న సుమారు 11ఎకరాలు, 33సెంట్లు భూమిని గంటరోతు శ్రీను బొక్క సురేష్ రాంప్రసాద్ లు కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూకబ్జాపై సమగ్ర విచారణ జరిపి నిరుపేదలైన దళితులకు భూములు వారికి అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రిపాటి బాలకృష్ణ, వేములూరి సత్తియ్య, మల్లెపూడి ఏసియ్య, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లక్ష విలువచేసే ప్లాస్టిక్ కవర్లు సీజ్...

## రూ.20 వేల జరిమానా...



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపాల్టీ ప్లాస్టిక్ కవర్లు నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేస్తుంది. వినియోగదారుల్లాగా షాపుల్లో కి వెళ్ళి కవర్ లు అడిగి వెంటనే వాటిని పట్టుకొని సీజ్ చేస్తున్నారు. ఆపై ఫైన్ విధిస్తున్నారు. అటు చిరు వ్యాపారులు, ఇటు పెద్ద షాపులను వదలడం లేదు. కాగా తాజాగా వాణిమహల్ రోడ్ పాత విక్టరీ బజార్ ఎదురుగా ఉన్న దినేష్ మహాలక్ష్మి మార్కెటింగ్ హొూల్ సెల్ కవర్ల వ్యాపారం నిర్వహిస్తున్నారు. సింగిల్ యూజ్ కవర్లు ఉన్నాయన్న సమాచారం మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు సిబ్బంది నీ అక్కడికి పంపి నాటకీయం గా కవర్లు వెలికి తీశారు. తను ఇటీవలే వ్యాపారం ఆరంభించానని ఇలాంటి కవర్లు ఇక పై విక్రయించాలని చెప్పిన పట్టించుకోలేదని వ్యాపారి కన్నీళ్ల పర్యంతం అయ్యాడు. పైగా లక్ష రూపాయలు సరుకు పోయిందని తిరిగి రూ 20 వేలు జరిమానా వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. అప్పు చేసి వ్యాపారం చేస్తున్నానని ఇపుడు మొత్తం పోగొట్టుకున్నానని పేర్కొన్నాడు. సీజ్ చేసిన ప్లాస్టిక్ కవర్లు మున్సిపల్ కార్యాలయం కు చేర్చారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ టివి రంగారావు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు అమ్మినా, వాడిన, కొనుగోలు దారులకు ఇచ్చినా భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.మండపేట ఏడిద రోడ్ వున్న రైస్ మిల్లు వ్యర్థాలు, చెత్త చెదరలు వెంటనే తొలగించాలని రైస్ మిల్లర్ లకు నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. తక్షణమే తొలగించని పక్షం లో రూ 25 వేలు జరిమానా వేసి తమ కార్మికులతో చెత్త వ్యర్థాలను డంపింగ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్ పక్కన ఎటువంటి చెత్త, వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారినీ ఆదేశించారు.

# ఎస్పీ కార్యాలయంలో స్పందన అర్జీ పరిష్కార వేదికకు 30 అర్జీలు






**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా, జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 31 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకి మరియు అడిషనల్ ఎస్పి పివిఆర్పిబి ప్రసాద్‌కి విన్నవించుకున్నారు.

## నూతన పిఎసిఎస్ ఛైర్మన్‌లతో

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గిడ్డి



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) ప్రతినిధులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ, ప్రతి సొసైటీలో ఇప్పటివరకు నిర్వహణ ఎలా జరిగింది, సిబ్బంది పనితీరు ఎలా ఉందన్న విషయాలను కొత్త కమిటీల సభ్యులు గమనించాలని సూచించారు. అదేవిధంగా రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు అందించడంలో సొసైటీలు మరింత చురుకుగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల మేలు కోసం సొసైటీలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. సొసైటీ భవనాలు లేదా గోడౌన్‌లు పాడైపోయి ఉంటే, వాటి కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి తన వద్దకు తీసుకురావాలని, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో పిఎసిఎస్ ఛైర్మన్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ రికార్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు ఆకస్మిక మృతి

## ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘంలో రికార్డ్ అసిస్టెంట్‌గా దీర్ఘ కాలంగా పనిస్తున్న మేడిశెట్టి వెంకటేశ్వరరావు(58) సోమవారం తెల్లవారు జామున గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. సైదిల్ పేట లోని ఆయన స్వగృహం లో మృతి చెందారు. 1998 జనవరి 3 న మున్సిపాలిటీ లో చేరారు. దీర్ఘకాలం గా ఇక్కడ బిల్లు కలెక్టర్ గా పనిచేశారు. ఈయనకు భార్య లీలా, కుమార్డు గణేష్ దుర్గా ప్రసాద్, కుమార్తె ఉన్నారు. నిన్నటి వరకు తమతో విధులు నిర్వహించిన వెంకటేశ్వరరావు మృతి ఉద్యోగులు, సిబ్బందిని కలచివేసింది. ఈయన మృతి పట్ల అంచనాల కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, సబార్డినేట్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కమిషనర్ టివి రంగారావు, డి ఇ శ్రీనివాస్, మేనేజర్ భీమరాజు రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, మెప్మా సి ఎం ఎం పి సుజాత, ఎఇ లు దాసరి పవన్, అనూష లక్ష్మి, అర్ ఓ జె వి ఎస్ శాస్త్రి, అర్ ఐ అందే శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది యూనియన్ నాయకులు యర్ర రాజశేఖర్, సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## ఆటోడ్రైవర్‌ను అడ్డగించి..

# దాడిచేసిన వ్యక్తి పై కేసు నమోదు

**ప్రయాణికులతో వస్తున్న ఆటోను అడ్డగించి వీరంగం**

**ప్రశ్నించిన ప్రయాణికులపై సైతం దాడి - బాధితుని పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రయాణికులతో వస్తున్న ఆటోను అడ్డగించి ఆటోడ్రైవర్‌పై పిడిగుద్దులతో దాడి చేసిన ఘటనతో మండలంలో కలకలం చోటుచేసుకుంది. మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు తెలిపిన వివరాల మేరకు రాయవరం మండలం, వెదురుపాక సావరం గ్రామానికి చెందిన వాసంశెట్టి రామకృష్ణ గత 5 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నారని, అక్టోబర్ 06 సోమవారం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో తన బంధువులు హైదరాబాద్ నుండి వస్తున్నారని, వారిని ఆటో లో తీసుకురావడానికి మాచవరం సెంటర్‌కు వెళ్ళగా, అప్పటికే తమ బందువులు మాచవరం వచ్చేసామని ఫోన్ చేయడంతో, రామకృష్ణ అక్కడకు చేరుకునేసరికి, శాక వినయ్ వంశి అనే వ్యక్తి మరొక ముగ్గురు వ్యక్తులతో కలిసి, మాచవరం వంతెనపై ఎదురుచూస్తున్న తమ బంధువులతో తప్పుడుగా మాట్లాడుతూ, ఇబ్బందులకు గురి చేయడంతో, అక్కడకు చేరుకున్న రామకృష్ణ తన బంధువులను ఆటోలో ఎక్కించుకొని మాచవరం నుండి తమ గ్రామమైన వి.సావరం బయలుదేరగా, వారు సోమేశ్వరం గ్రామంలోని శివాలయం వద్దకు చేరేసరికి శాఖ వినయ్ వంశి తన ముగ్గురు అనుచరులతో కలిసి ఆటోను అడ్డగించి, రామకృష్ణను పురుష పదాలతో దూషిస్తూ, నువ్వు ఎవరు వీళ్ళను తీసుకు వెళ్ళడానికి అనగా వీరు నా బంధువులని రామకృష్ణ, వంశీతో చెప్పినప్పటికీ, దానికి రుజువు ఏమిటని ప్రశ్నిస్తూ, రామకృష్ణపై దాడికి తెగబడ్డారని, రామకృష్ణ పై దాడి జరగడం చూసి, ఇది మంచి పద్దతి కాదని ఆటోలో ఉన్న మహిళా ప్రయాణికురాలైన అనసురి అన్నపూర్ణ వంశీ నుండి ప్రశ్నించగా, అతబడు ఆమెనుళదవడ పై బలంగా కొట్టి, నేను ఇక్కడ లోకల్. అంటూ బిగ్గరగా అరుస్తూ భయానక పరిస్థితి కల్పించాడని, అప్పటికే దెబ్బలు తిన్న రామకృష్ణ గొడవ వద్దు వదిలేయండి వెళ్లిపోతాము అని కోరినా, వంశీ అతనితో, నేను ఇక్కడ మాట్లాడు తుంటే, నువ్వెడివిరా మధ్యలో వారిని తీసుకుపోవడానికి అంటూ కేకలు వేస్తూ మరొకసారి రామకృష్ణ పై వంశీ తన అనుచరులైన ముగ్గురు వ్యక్తులతో కలిసి దాడి చేసి, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ లాక్కుని,అతనిపై పిడిగుద్దులు కురిపిస్తూ, చంపేస్తానని భయపెట్టడంతో, ఏమి చేయాలో తెలియని పరిస్థితులలో, రామకృష్ణ ప్రాణ భయంతో ఆటోను అక్కడే వదిలి, అనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్‌కు వెళ్లి వైద్యం చేయించుకున్నారని, ఆటోలో ఉన్న ప్రయాణికులు వేరొక ఆటోలో తమ ప్రాంతానికి చేరారని, కాగా ఘటనపై బాధితుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మండపేట రూరల్ సిఐ పి.దొరరాజు తెలిపారు.

# పించన్లు, దుప్పట్లు, వికలాంగుడికి వీల్ చైర్ పంపిణీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వి.టి.డిగ్రీ కాలేజీ ఆనందా గార్డెన్స్ లో వృద్ధులకు పించన్లు దుప్పట్లు, వికలాంగునికి వీల్ చైర్ అందచేసే కార్యక్రమం అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆటోనగర్ శ్రీ దుర్గాభవాని గ్యాస్ వెల్డింగ్ వర్క్స్ అధినేత చలపరెడ్డి రాజు ఆయన కుటుంబ సభ్యులు,రాజమండ్రికి చెందిన వస్త్ర వ్యాపారసంస్థ అధినేత తూతిక ప్రసాద్ వారి కుటుంబ సభ్యులను క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగా భవాని వేదిక మీదకు ఆహ్వానించి పరిచయం చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా నిర్విరామంగా ఈ విధంగా వృద్ధులకు సేవ చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.40 వేలు అందచేశారు. తూతిక ప్రసాద్ మరియు వారి కుటుంబ సభ్యులు వృద్ధులందరికీ భోజనం ప్యాకెట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. చలపరెడ్డి రాజు కుమారుడు కీ.శే.చలపరెడ్డి గీతా సాయి కుమార్ జ్ఞాపకార్థం ఒక వికలాంగునికి వీల్ చైర్ అందచేశారు.పి.సుష్మ (ఐటి డెవలపర్స్, హైదరాబాద్) తన తండ్రి జ్ఞాపకార్థం సత్యకీర్తి ఆనే పాలిటెక్నిక్ చదువుతున్న పేద విద్యార్దినికి రూ.5 వేలు అందచేశారు. కె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి రూ.6 వేలు, నల్లి నాగేశ్వర సత్యనారాయణ రూ.5 వేలు,పుచ్చల సాయి జిగీష రూ.3 వేలు విద్య నిమిత్తం క్లబ్ కు అందచేశారు.భేరి రత్నాంబ సోదరి కుమార్తె ఎన్.కె.జె.భారతి వృద్ధులందరికీ అల్పాహారాన్ని అందించారు.ముఖ్య అతిథులను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భేరి రత్నాంబ, లంకే శ్రీదేవి, అనసూరి శ్రీనివాస్, రామబ్రహ్మం,రొక్కం అప్పారావు,శీలం రామకృష్ణ,ఉప్పులూరి కాశీ విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అంతా క్లబ్ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో జరిగింది.

# స్వచ్ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర ఉత్తమ అవార్డు అందుకున్న మోహన్



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు మండలంలోని మోతుగూడెం గ్రామపంచాయితీ లో స్వచ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం మంచిగా నిర్వహించినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి గుంపెనపల్లి మోహన్ కు ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా అవార్డు ను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా కేంద్రం పాడేరులో సోమవారం, ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. మోతుగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో అనేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లా స్థాయిలో తమకు ఉత్తమ అవార్డుని పంచాయతీ కార్యదర్శి మోహన్ జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవటం జరిగిందని తెలిపారు. అవార్డు అందుకున్న మోహన్ ను మోతుగూడెం గ్రామపంచాయతీ, చింతూరు మండల ప్రజలు, స్థానిక ఎండిఓ, సహచర ఉద్యోగులు ప్రశంసించి అభినందించారు.

# కలెక్టర్ నుండి అవార్డులు...

## స్వచ్ఛ మున్సిపాలిటీగా మండపేట...



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో స్వచ్ఛ మున్సిపల్ కార్యాలయం, స్వచ్ఛ మున్సిపాలిటీగా మండపేట మున్సిపాలిటీ కావడంతో సోమవారం జిల్లా కేంద్రం అమలాపురం లో కలెక్టర్ మహేష్ కుమార్ నుండి చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి,కమీషనర్ టివి రంగారావులు అవార్డులు అందుకున్నారు. స్వచ్ఛాంధ్ర-2025 అవార్డుల ప్రధాన కార్యక్రమంలో భాగంగా రెండు అవార్డులను చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గరాణి మున్సిపల్ కమీషనరు టి.వి.రంగారావులు అందుకున్నారు.

## కిరణ్ కుమార్ గౌడ్...

గతంలో పట్టణమంత ఫాగింగ్ తో దోమల బెడద లేకుండా చూసేవారు అదేవిధంగా పెద్ద చిన్న డ్రైనేజిలు, రోడ్డులు శుభ్రపరచడంలో పోటీ పడేవారు కాని ఇప్పుడు ఆ శుభ్రత భాధ్యత లేక పోయినా అవార్డులు మాత్రం ముంచేత్తుతున్నాయన్నారు.



## దేవగుప్తం చెరువుపై

# కలెక్టర్‌కు ఫిర్యాదు






**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం దేవగుప్తం గ్రామం నల్లగుంట ప్రాంతానికి చెందిన చెరువు గత పది సంవత్సరాలు గా మరమ్మతులకు నోచుకోవడం లేదని స్థానికులు సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.స్థానికుడు వైఎస్ఆర్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా రామకృష్ణ మీడియా తో మాట్లాడుతూ దేవగుప్తం గ్రామంలో త్రాగు నీరు కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే గ్రామ పంచాయతీ సర్పంచ్‌కి గాని, సెక్రటరీకి గాని పట్టించి చుకోవడం లేదని అన్నారు. పంచాయతీ నిధులతో ప్రజలకు ఉపయోగ పడి పనులు చేయకుండా, ఒకే ఒక్క ఇంటికి సిసి రోడ్డు వేసి నిధులు దుర్వినియోగం చేస్తున్నారు అని రామకృష్ణ మండిపడ్డారు. ప్రజలకు కనీస సదుపాయాలు కలిపించపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాము అని, ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి చెరువు మరమ్మత్తులు చేయించి ప్రజలకు త్రాగు నీరు కొరత లేకుండా చూడాలని ఆయన కోరారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తున్నాం..

## జిల్లా వైయస్సార్సీపి లీగల్ సెల్ విభాగం

**బార్ అసోసియేషన్ పిలుపు.. కోర్టు విధుల బహిష్కరణ చేయండి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి పై న్యాయవాది రాకేష్ కిషోర్ షూ విసిరేందుకు ప్రయత్నించిన చర్యపై తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్సీపి లీగల్ సెల్ ఖండించారు. ఇలాంటి చర్య రాజ్యాంగాన్ని న్యాయ వ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని ఇలాంటి చర్యలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని చర్యలు చేపట్టాలని లాయర్ రాకేష్ కిషోర్ పై తగు విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఈ చర్యకు మంగళవారం నేడు జరిగే రాజమహేంద్రవరం పట్టణం స్థానిక బార్ అసోసియేషన్ వారు చేపట్టే కోర్టు విధుల బహిష్కరణను విజయవంతం చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో పీ.వీ.వి ఎస్ బి.రాజు, సాదిక్ హుస్సేన్,హసీనా బేగం, డి.వి.వి త్రినాథ్, సి.హెచ్.వి. రామారావుచౌదరి, సి.పి రెడ్డి, సుమన్ పాల్, డి.రాజారత్నం, ఏ.రూపారాజేశ్వరి, సందాసి చినబాబు, వి.సురేష్ కుమార్, నందా, ఎం.హేమంత్ కుమార్, బి.రాజు, జంగా రాజశేఖర్, తదితరులు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తున్నాం : ఎ.ఎస్.ఎఫ్ నేతలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక రాజేంద్రనగర్‌లో ఉన్న అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయం లో న్యాయవాది, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాడేపల్లి విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజేఐ) బి.ఆర్ గవాయిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఒక ప్రకటనలో అన్నారు. కేసు విచారణ జరుగు తుండగా న్యాయవాది కిషోర్ రాకేష్ సిజెఐ వద్దకు అతి దగ్గరగా వెళ్లి తన కాలుకున్న బూటు తీసి ఆయనపై విసిరేందుకు ప్రయత్నం చేశారని అయితే తోటి న్యాయవాదులు, సిబ్బంది అడ్డుకున్నారని ఇది న్యాయమూర్తిపై దాడి కాదని భారతదేశ ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణిస్తున్నాం, అతను ఒక న్యాయవాద లేదా తీవ్రవాద,ఈ దాడిలో రాజకీయ కుట్ర దాగి ఉందని ఈ దాడి సంఘటనలో సమగ్ర విచారణ చేయాలని అన్నారు. దీని వెనుక ఎవరున్నారు అనేది నిగ్గు తేల్చాలని అన్నారు. రాజ్యాంగ విలువలు భారత దేశంలో ఉండడం లేదని మతం అనే ముసుగులో మనుషులు మతితప్పి ప్రవర్తిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి నాయకులు కడిమి జీవన్, కాకర జేమ్స్,పిండి అశోక్, కోటిపల్లి రాజు,గడ్డి సత్తిబాబు, దొడ్డి కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యానిమేషన్ ప్రిన్సిపాల్‌కు గురుబ్రహ్మ అవార్డు ప్రధానం..




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన ఉన్న ఆదిత్య యానిమేషన్ విభాగానికి చెందిన ప్రిన్సిపాల్ ఎం.చంద్రశేఖర్‌కు గురుబ్రహ్మ అవార్డుకు ఎంపిక చేసి అవార్డును ప్రదానం చేయడం జరిగింది. ప్రతి సంవత్సరము బోధనలోను, వ్యక్తిత్వం లోనూ క్రమశిక్షణలోనూ, విద్యార్థులకు ఎల్ఎస్ఆర్ డబ్ల్యు నైపుణ్యాలను మప్పడంలోనూ, క్యాంపస్ సెలక్షన్స్‌లో నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చే విధంగా తీర్చిదిద్దడంలో చంద్రశేఖర్ విశేష ప్రతిభ కనబరిచారని రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ప్రపంచ గురుపూజోత్సవ దినోత్సవం సందర్భంగా, గోదావరి టాలెంట్ టెస్ట్- 2025 విజేతల పురస్కార ప్రధాన ఉత్సవంలో భాగంగా ఆత్మీయంగా జ్ఞాపికతో, పూలమాలతో, శాలువా తో ఘనంగా సత్కరించారు.విషయం తెలిసిన ఆదిత్య అధినేత ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్,డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణికుమార్ ఎస్.కె.ఎన్.రెహమాన్, డి రామకృష్ణ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్. వి.రమాదేవి ప్రత్యేక శుభాశీస్సులు అందజేశారు. ఇలాంటి అవార్డులు మరిన్ని పొందాలని వైస్ ప్రిన్సిపాల్స్, ప్రసాద్,ఆనంద్,తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్ :** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠ శాలలోని ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం లో జిల్లా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలబాలికల బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న ఎమ్. తనుశ్రీ 54-57 కిలోల విభాగంలో పదవ తరగతి చదువుతున్న పి.సిమ్రిత రెడ్డి 75-80 కిలోల విభాగంలో, జి. సాకేత్ రెడ్డి 75-80 కిలోల విభాగంలో బంగారు పథకాలను గెలుపొంది రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనారు. రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా బాక్సింగ్ సమాఖ్య వారి ఆధ్వర్యంలో హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలోని బాక్సింగ్ హాల్ లో అక్టోబర్ 10.11.12 తేదీలలో నిర్వ హించనున్న 69వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు . ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరా వు, వి.యు. ఎం. ప్రసాద్ , హనుమంతరావు. ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను అభినందించారు.

## దళిత, బిసి, ముస్లిం సమస్యల పరిష్కారం కోసం ఎంఐఎంను గెలిపించాలి

**ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసర్ ఆర్ఫాత్**

**పెద్దపల్లి :** రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీలను కలుపుకొని పోటీ చేయబోతుం దని ఎంఐఎం పార్టీ ఆదరించి ఎక్కువ సంఖ్యలో అభ్యర్థుల ను గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసర్ అర్ఫాత్ అన్నారు. సోమవారం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లిలో పట్టణంలో మహమ్మద్ బేగ్ నివాసంలో పెద్దపల్లి జిల్లా స్థాయి పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసర్ అర్ఫాత్, జిహెచ్ఎంసి రియాసత్ నగర్ కార్పొరేటర్ మిర్జా సలీం బేగ్ లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దళిత, బిసి, ముస్లిం వార్డులు అభివృద్ధి జరగాలం టే, దళిత, ముస్లింల సమస్య లు పరిష్కారం కావాలంటే ఎంఐఎం పార్టీ అభ్యర్థులను అత్యధికంగా పంచాయితీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిప ల్ కౌన్సిల్ కు గెలిపించి పంపిస్తేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. పెద్దపల్లిలో దళిత బిసి ముస్లిం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వీటి పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీనీ ఆదరించి గెలిపిస్తే, చొరవ తీసుకుంటుందన్నారు.

# రిజర్వేషన్లు మారే చాన్స్

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కోర్టులో బ్రేక్ పడే అవకాశం**

**8వ తేదీన కోర్టు తీర్పు..**

**అనుమతించని పక్షంలో పాత రిజర్వేషన్లే కొనసాగింపు**

**ఆశావాహుల్లో సర్వత్రా ఉత్కంఠ**




**మంచిర్యాల :** స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇటీవల ఖరారైన రిజర్వేషన్లు మారనున్నాయా.. అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో 42 శాతం బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం.. దీన్ని సవాల్ చేస్తూ పలువురు కోర్టును ఆశ్రయించడంపై ఉత్కంఠ నెలకొన్నది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీ చేసిన తీర్మానం గవర్నర్ దగ్గరే పెండింగ్‌లో ఉండగా, ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు ప్రభుత్వమే జీవో ఇవ్వాల్సిన అవసరం ఏమిటని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికలకు పది రోజులు ఆగాలని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో రిజర్వేషన్ల అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. కోర్టు విచారణ అనంతరం ఎన్నికలపై ప్రభుత్వం ముందుకెళ్తుందని అంతా భావించారు. కానీ, కోర్టులో కేసు ఉండగానే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు విడుతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో 8న కోర్టు ఏం తీర్పు ఇస్తుంది.. మొన్న చేసిన రిజర్వేషన్లు ఉంటాయా మారుతాయా. అన్న ఆందోళన నెలకొన్నది.

### 69 శాతానికి చేరనున్న రిజర్వేషన్లు..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్ర స్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో.. ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే ఉన్న 27 శాతం కలిపితే రిజర్వేషన్లు 69 శాతం దాటిపోతున్నాయి. రా జ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. 2018లో అప్పుడున్న బీఆర్ఎస్ సర్కారు బీసీల రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతో పాత రిజర్వేషన్లను అనుసరించే ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో పెంచిన రిజర్వేషన్లకు కోర్టు బ్రేకులు వేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కోర్టు తీర్పును మరో తేదీకి వాయిదా వేస్తే తుది తీర్పు వచ్చే దాకా ప్రభుత్వం ఎదురుచూడక తప్పదు. ఒకవేళ కోర్టులో కేసు పెండింగ్ ఉండగానే ఎన్నికలకు వెళ్తే.. ఆ ఎన్నికలను సైతం కోర్టు రద్దు చేయొచ్చు. అంత దూరం తీసుకురావడం కంటే తుది తీర్పు వెలువడే వరకూ వేచి చూడడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వేషన్ల పెంపు సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు సైతం చెబుతున్నారు. దీంతో ఇటీవల ఖరా రైన రిజర్వేషన్లు మారడం తప్పనిసరిగా కనిపిస్తున్నది. అదే జరిగితే అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చాయంటూ సంబురప డుతున్న ఆశావహుల ఆశలు అడియాసలు కానున్నాయి.

### వేడెక్కిన రాజకీయాలు.. ఆచీతూచి అడుగులు..

రిజర్వేషన్ల ఖరారు.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ నేపథ్యంలో గ్రామాలు, మండల స్థాయిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కొత్తగా ఖరారైన రిజర్వేషన్లను అనుసరించి ఆశావాహులు చాలా మంది అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి తామే అభ్యర్థులమనే ప్రచారం చేసుకుంటున్నారు. సర్పంచ్ ఎవరు, ఎంపీటీసీ ఎవరు, జడ్పీటీసీ ఎవరు అంటూ జనాల్లో చర్చ మొదలైంది. ఎవరెవరు బరిలో ఉంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశాలున్నాయి. అన్న అంశాలపై జోరుగా చర్చ నడుస్తున్నది. రిజర్వేషన్లు ఖరారవడంతో ప్రతి స్థానానికి ఒక్కో పార్టీ నుంచి నలుగురైదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. ఎవరికి వారు పార్టీల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరి పంథాలో వారు రాజకీయం మొదలుపెట్టారు. సద్దుల బతుకమ్మ.. దసరా పండుగల్లో రాజకీయ ఉనికి చాటుకునే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. కాగా, ఈ రిజర్వేషన్లు ఉంటాయా.. ఉండవా అన్న దానిపై స్పష్టత లేకపోవడం ఆశావాహులకు ఇబ్బందిగా మారింది. ఓ వైపు తాము బరిలో ఉంటామనే సంకేతాలు ఇస్తూనే.. ఖర్చుల విషయంలో చాలా మంది ఆచీతూచి అడుగులు వేస్తున్నారు. దీంతో ఈ నెల 8వ తేదీన కోర్టు ఏం చెబుతుంది అన్నది కీలకంగా మారింది. కోర్టు బీసీ రిజర్వేషన్లపై అనుకూలంగా స్పందించాలని కొందరు, పాత రిజర్వేషన్లకే కొనసాగించేలా తీర్పు ఇవ్వాలని మరికొందరు కోరుకుంటున్నారు. దీంతో కోర్టు ఏం చెబుతుందో అన్న ఆసక్తి ఆశావాహుల్లో ఎక్కువైపోయింది.

### ఆ గ్రామాల్లో మార్పు అనివార్యం..

రిజర్వేషన్ల కేటాయింపు ఎలా ఉంటుందన్నది పక్కనపెడితే ఉమ్మడి జిల్లాలో వేమనపల్లి, నెన్నెల, దస్తురాబాద్, ఖనాపూర్, తాంసి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్లు గందరగోళంగా మారాయి. అసలు ఎస్సీ జనాభా లేని గ్రామాల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడం, బీసీలే లేని గ్రామాల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై ఆయా గ్రామాల వాసులు నిరసనలు, ఆందోళనలకు చేపట్టారు. తమ గ్రామాలకు కేటాయించిన రిజర్వేషన్లు మార్చాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లు మార్చక తప్పనిపరిస్థితి నెలకొంది. కోర్టు తీర్పు అనంతరం చోటుచేసుకునే పరిణామాలకు అనుకూలంగా ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లను మార్చడం అనివార్యం కానున్నది. మొత్తం రిజర్వేషన్లు మార్చాల్సి వస్తే అప్పుడైనా తమ గ్రామాలకు న్యాయం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అబద్దాలకు మెసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ

**అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది కాంగ్రెస్ ప్రభుత్వం.**

**కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును ప్రతి గడపకు తీసుకువేళ్తాం.**

**కాంగ్రెస్ మెసాలను ప్రజలకు వివరిస్తాం.**

**కాంగ్రెస్ మెసపూరిత పాలనకు విసిగిపోయునా ప్రజలు కేసీఆర్ పాలనను కోరుతున్నారు**

**మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.**



**గోదావరిఖని :** అబద్దాలకు మె?సాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం స్దానిక తిలక్ డౌన్ విజయమ్మ నిలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదని దినిపై స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడ అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపు చ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మె?సం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అనంతరం డివిజన్ లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులను అందించారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ ఇంజపురి నవీన్ కుమార్ మేతుకు దేవరాజ్ నారాయణదాసు మారుతి నీరటి శ్రీనివాస్ మేడి సదానందం దొమ్మేటి వాసు సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ సారయ్య నాయక్ కోర్రీ ఓదేలు ముద్దసాని సంధ్యా రెడ్డి చింటూ కనకలక్ష్మి గుర్రం పద్మ రామరాజుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్బంగా క్రికెట్ టోర్నమెంట్.

**వనపర్తి :** సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన నాఔఖీ బర్త్ డే కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలు రమేష్ టీం.వనపర్తి జిల్లా కేంద్రంలో 20వ వార్డు గాంధీనగర్ లో వనపర్తి అభివృద్ధి ప్రధాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేసిన వనపర్తి ఃఖీూ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి.వనపర్తి నీ అభివృద్ధి పథంలో నడిపించిన శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్ని చెరువులను ట్యాంక్ బండ్లుగా, ఏఔఖ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, ఫిషరీస్, రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ, ఏదుల రిజర్వాయిర్, సాగునీరు కు కృషి చేశారు అని యువకులు అందరు గత మూడు రోజులుగా నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి నీ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాఔఖీ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని మంచిగా రాణించిన టీం సభ్యులను అభినందనలు తెలిపిన సునీల్ వాల్మీకి రాబోయే రోజుల్లో ఆట మీద ఇంకా మంచి నైపుణ్యం సాధించి జిల్లా స్థాయి లో రాణించాలి అని యువకులను ప్రోత్సహించడం జరిగింది.విన్నర్స్ టీ రమేష్ (ఇః), గంగాధర్ (లఇః), శివానందు, వంశీ, అశోక్, హర్ష, పవన్, బన్నీ, చంటి, రామ్ చరణ్, ఒమేష్.రన్నెర్స్ టీం వేణు, రాజేష్, పరమేష్, శివ, గణేష్, రామ్ ప్రసాద్, రమేష్, బబ్లు, రెహ్మాత్, శివ రిడు, మధు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా టోర్నమెంట్ పాల్గొన్న సునీల్ వాల్మీకి యూత్ సభ్యులు బాలరాజు, అరుణ్, నాగరాజు, రాజు, నిర్వాహకుల బృందం



కుమార్, జనార్దన్, ఇబ్రహీం, మహేష్, నరేందర్, అఫ్జల్, శివ, మాట మహేష్, సాయి సాగర్, మహేష్ దే, వెంకటేష్ పాల్గొన్నారు

**తేజస్ స్టీల్ ఇండస్ట్రీని వరించిన**

# స్వచ్ఛ ఆంధ్రా అవార్డు

**కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మండవిల్లి శివ, మాధవిలత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాజమండ్రికి చెందిన తేజస్ స్టీల్ ఇండస్ట్రీస్ అధినేత మండవిల్లి మాధవి లత జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఇండస్ట్రీస్ అవార్డు అందుకున్నారు. రాజమండ్రి రూరల్ లోని స్టీల్ కిచెన్ సింక్స్ తయారీదారులైన మెస్సర్స్ తేజస్ స్టీల్ ఇండస్ట్రీస్ (ఎం.ఎస్.ఎం.ఈ'ఎస్) విభాగంలో ఈ అవార్డును సోమవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో జరిగిన అవార్డుల పురస్కార ప్రదాన సభలో కలెక్టర్ కీర్తి చేకూరి చేతుల మీదుగా వైశ్య ప్రముఖుడు మండవిల్లి శివ సతీమణి మండవిల్లి మాధవిలత ఆందుకున్నారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఒకేఒక స్టీల్ కిచెన్ సింక్స్ పరిశ్రమ అయిన తమ సంస్థకు స్వచ్ఛ ఇండస్ట్రీస్ విభాగంలో జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్రా అవార్డు లభించిందని, ఈ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి, కొవ్వూరు ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండవిల్లి శివ, కుమార్తె శాంభవి తదితరులు పాల్గొన్నారు.

**డిఎంహెచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల**

# రూబీ జూబ్లీ సమ్మేళనం

**చదువులమ్మ చెట్టు నీడలో గురువులకు సత్కారం**

**40ఏళ్ళ క్రితం జ్ఞాపకాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు..**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డి.ఎం.హెచ్.స్కూలు 1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల రూబీ జూబ్లీ సమ్మేళనం స్కూలు ఆవరణలో సందడిగా సరదాగా జరిగింది. చదువులమ్మ చెట్టు నీడలో 40 ఏళ్ళ తర్వాత చేరిన పూర్వ విద్యార్థులు తరగతి గదులను సందర్శించి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల ను సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. బెంగుళూరు, హైదరాబాద్, నెల్లూరు, విశాఖపట్టణం, విజయవాడ, అమలాపురం, రంపచోడవరం, మారేడుమిల్లి తదితర ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు కుటుంబాలతో సహా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి కొమ్ము పాపారావు మాట్లాడుతూ తమ బ్యాచ్‌లో ఎంతోమంది ఇప్పుడు, పోలీసు అధికారులుగా, బ్యాంకు అధికారులుగా, డ్రిల్లు మాస్టార్లుగా, వ్యాపారాల్లోను, పారిశ్రామిక రంగంలోను ఉన్నారని చెప్పారు. తమ బ్యాచ్‌లో కొందరు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నారని, వారికి మిగతావారు తమవంతు సాయం అందించాలని అనుకుంటు న్నామని కొమ్ము పాపారావు చెప్పారు. ఈ పాఠశాలకు అవసరమైన సదుపాయం కల్పిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో దయానిధి, కొల్లి శ్రీను, రాంబాబు, కోసూరి, నీలాద్రి వెంకటేశ్వరరావు, మావూరి శ్రీను, అక్కిరెడ్డి గోవిందరాజు, వాయునందనరావు, డి.ఎం.హెచ్.ఎస్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విలీన మండలాల సమస్యలు పరిష్కరించండి..

**బీజేపీ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య**



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** విలీన మండలాలైన చింతూరు, ఎటపాక, కూనవరం, విఆర్ పురం మండలాల్లో గత నాలుగు నెలలుగా తరచూ వస్తున్న గోదావరి వరదలకు అనేక ఇబ్బందులు పడ్డారని వారిని ఆదుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి సాయం వెంకయ్య, చింతూరు మండల మాజీ అధ్యక్షులు దాసరి వెంకటరమణారెడ్డి ఒక విజ్ఞాపన పత్రంలో ఐటీడీఏ పిఓకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆ వినతి పత్రంలో 4 మండలాల్లో వేసిన పంటలు మునిగిపోయి, చేయడానికి పని లేక, ఉపాధి అవకాశాలు లేక, వందరోజుల పని కూడా లేక, కొనడానికి అందుబాటులో నిత్యవసర వస్తువు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం నిత్యవసర వస్తువులు గాని, రొక్కం గాని, నేటికి అందలేదని ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి మండలాన్ని యూనిట్గా తీసుకొని ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు రొక్కం, నిత్యవసర వస్తువులు, బియ్యం ఇప్పించాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వీలీన మండలాల ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి అమలవుతున్న ఆదికర్మ యోగి పథకాన్ని గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా కళాజాతాల ద్వారా ప్రతి గ్రామంలో ప్రచారం చేసి ప్రజలకు సక్రమంగా ఆదుకోవాలని కోరారు. అలాగే ఇటీవల పోలవరం భూమి నష్టపరిహారం పొందిన గిరిజన రైతులకు రక్షణగా తమరు ఇచ్చిన ఆర్డర్ కాపీని అమలు చేయవలసిందిగా కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు మండలాల తహసిల్దార్, పోలీస్ అధికారుల ద్వారా విస్తృత ప్రచారం చేయించి నిర్వాసిత గ్రామాల్లో భూమి ఆక్రమణకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రత్తయ్య, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ దగ్గు మందుతో మరణాలు



కల్తీ దగ్గు ఔషధంతో ఆయా రాష్ట్రాల్లో చిన్నారుల మృతి వ్యవహారంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. సంబంధిత ఆరోపణలపై దర్యాప్తు చేయాలని మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కల్తీ మందుల విక్రయాలను వెంటనే నిషేధించాలని ఆదేశించింది. రెండు వారాల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని నోటీసులో పేర్కొంది. కల్తీ ఔషధాల సరఫరాపై దర్యాప్తునకు ఆదేశించాలని కేంద్ర ఆరోగ్యశాఖ, డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ లకు కమిషన్ సూచించింది. అదేవిధంగా రాష్ట్రాల్లోని ప్రాంతీయ ప్రయోగశాలలు కల్తీ మందుల నమూనాలను సేకరించి పరీక్ష నివేదికలను సమర్పించేలా కూడా ఆదేశాలు జారీ చేయాలని చెప్పింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని కొన్ని జిల్లాల్లో కల్తీ దగ్గు మందుతో 12 మంది చిన్నారులు మరణించిన వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ తమకు ఫిర్యాదు అందిందని కమిషన్ తెలిపింది. ఫిర్యాదులోని ఆరోపణలను చూస్తుంటే.. హక్కులు తీవ్ర ఉల్లంఘనకు గురైనట్లు కనిపిస్తోందని చెప్పింది. అయితే.. కిడ్నీలు విఫలం కావడం, ఇతర సమస్యలతో ముడిపడి ఉన్న ఈ కేసుల్లో మరణాలకు కచ్చితమైన కారణం ఇంకా అస్పష్టంగానే ఉందని పేర్కొంది.

## శత్రు సబ్‌మెరైన్లను పసిగట్టే ఆండ్రోత్




విశాఖపట్నం

భారత నౌకాదళంలో మరో అత్యాధునిక యుద్ధ నౌక చేరింది. తీర ప్రాంతానికి సమీపంలోని సముద్ర జలాల్లో మాటువేసిన శత్రుదేశాల జలాంతర్గాముల (సబ్‌మెరైన్)ను పసిగట్టే సామర్థ్యం కలిగిన ఐఎన్ఎస ఆండ్రోత్ విశాఖ తీరంలో జలప్రవేశం చేసింది. విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో తూర్పు నౌకాదళం వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ ఈ నౌకను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'ఆండ్రోత్' చేరికతో భారత నౌకాదళం శక్తి, సామర్థ్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఈ నౌక తయారీకి కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్ అండ్ ఇంజనీర్స్(జీఆర్ఎస్ఈ)కు చెందిన ఇంజనీర్లు, డిజైనర్స్ శక్తివంచన లేకుండా కృషి చేశారని ప్రశంసించారు. భారత నేవీలో చేరిన రెండో యాంటీ సబ్‌మెరైన్ వాటర్‌ఫేర్‌షాలో వాటర్‌క్రాఫ్ట్‌గా ఆండ్రోత్ నిలిచిందన్నారు.

## వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం

కోల్‌కతా

రాష్ట్రంలో సంభవించిన వరదలకు, ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌లో తలెత్తిన దుర్భర పరిస్థితులకు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (వీడీవీసీ) కారణమంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వరదలను ఆమె మానవ నిర్మిత విపత్తుగా అభివర్ణించారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్  ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని మమతా ఆరోపించారు. శనివారం నుంచి నమోదవుతున్న రికార్డు స్థాయి వర్షపాతం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న డార్జిలింగ్, చుట్టుపక్కల ప్రాంతాలలో డీవీసీ చేపట్టిన చర్యలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయని ఆమె  ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలు, కొండచరియలు విరిగిపడిన కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి  రూ. ఐదు లక్షల పరిహారం, ఒకరికి హోమ్‌గార్డ్ ఉద్యోగం ప్రకటించారు. డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేమని, అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు బాగ్డోగ్రాకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన మమతా బెనర్జీ డీవీసీపై పలు ఆరోపణలు చేశారు. జార?ండ్‌ను వరదల నుంచి రక్షించేందుకు డీవీసీ మైథాన్,పాంచెట్ రిజర్వాయర్ల నుంచి ఇష్టం వచ్చినట్లుగా నీటిని విడుదల చేసిందని, ఇది దిగువ ప్రాంతమైన బెంగాల్‌లో పరిస్థితిని మరింత దారుణంగా మార్చిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. కేవలం 12 గంటల్లో 300 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని. దీని కారణంగా హైవేలు, వంతెనలు, ఇళ్లు ధ్వంసమయ్యాయ న్నారు. కాగా డార్జిలింగ్‌లోని మిరిక్, సుఖియాపోఖ్రి, జోరెబంగ్లో, అలాగే జల్పాయ్‌గురి జిల్లాలోని నాగర్‌కట వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. ఇప్పటివరకు ఉత్తర బెంగాల్ వరదలలో 23 మంది మృతి చెందారని మమత తెలిపారు. డార్జిలింగ్, మిరిక్, కాలింపాంగ్‌లలో 18 మంది, నాగర్‌కటలో ఐదుగురు మృతి చెందారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. కాగా వరద ప్రభావిత జిల్లాల్లో చిక్కుకుపోయిన పర్యాటకులను తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం 45 బస్సులను ఏర్పాటు చేసింది. ఇప్పటికే దాదాపు 500 మంది పర్యాటకులను తరలించామని, మరో 250 మందికి సిలిగురిలో వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. డైమండ్ హార్బర్ నుండి తప్పిపోయిన ఒక వ్యక్తి మినహా మిగిలిన పర్యాటకులందరినీ రక్షించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. చిక్కుకుపోయిన పర్యాటకుల నుంచి డబ్బులు వసూలు చేయవద్దని, గదులు ఖాళీ చేయమని ఒత్తిడి చేయవద్దని హోటళ్లను ప్రభుత్వం ఆదేశించింది. ఆ ఖర్చులను తామే భరిస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది.

# బిహార్ దంగల్ షురూ

న్యూఢిల్లీ




దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. బిహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ చెప్పారు. నవంబరు 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని, 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్, వివేక్ జోషిలతో కలసి ఆయన ఈ వివరాలను వెల్లడించారు. అన్ని ఎన్నికల కన్నా ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవని అభివర్ణించారు. అక్టోబరు నెలాఖరులో జరిగే ఛత్ పూజ ఉత్సవాల తర్వాత ఎన్నికలు జరపాలని రాజకీయ పార్టీలు కోరడంతో అందుకు అనుగుణంగా తేదీలను నిర్ణయించామని తెలిపారు. దాదాపు 8.5 లక్షల మంది అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తారని వివరించారు. బిహార్‌లో సోమవారం నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్టు ప్రకటించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వివాదం నేపథ్యంలో.. కౌంటింగ్‌లో చివరి రెండు రౌండ్లు మిగిలేసరికల్లా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కచ్చితంగా పూర్తి చేయనున్నట్టు వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను శుద్ధీకరణగా జ్ఞానేశ్‌కుమార్ అభివర్ణించారు. దానితో 69 లక్షల ఓట్లను తొలగించినట్టు చెప్పారు. కాగా, బిహార్‌లో రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నా రు. తొలి విడతలో 121 స్థానాల ఎన్నికలకు అక్టోబర్ 10న నోటిఫికేషన్ విడుదలవుతుంది. 20వ తేదీ నాటికి నామినేషన్ల ప్రక్రియ పూర్తయి అభ్యర్థులు ఖరారవుతారు. నవంబర్ 6న పోలింగ్ జరుగుతుంది. రెండో విడతలో 122 స్థానాలకు అక్టోబర్ 13న నోటిఫికేషన్ ఇస్తారు. 23వ తేదీ నాటికి అభ్యర్థులు ఖరారవుతారు. నవంబర్ 11న పోలింగ్ జరుగుతుంది. మొత్తం అన్ని స్థానాలకు 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు విడుదల చేస్తారు.

**దేశవ్యాప్తంగా ఎనిమిది చోట్ల ఉప ఎన్నికలు**

తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం సహా దేశవ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్ల ఉప ఎన్నికలకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. జమ్మూకశ్మీర్‌లోని బుడ్గామ్, నగ్రోటా, రాజస్థాన్‌లోని అంతా, జార?ండ్‌లోని ఘట్‌సిలా, పంజాబ్‌లోని తరన్ తరన్, మిజోరంలోని డంపా, ఒడిశాలోని నౌపాడ నియోజకవర్గాలకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. రెండు స్థానాల్లో గెలిచిన జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా బుడ్గామ్ స్థానాన్ని వదులుకోవడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. రాజస్థాన్‌లోని అంతా స్థానం బీజేపీ ఎమ్మెల్యే కొందరిని తుపాకీతో బెదిరించిన కేసు కారణంగా అనర్హతకు గురవడంతో ఉప ఎన్నిక జరుగుతోంది. మిగతా ఆరు స్థానాల్లో ఎమ్మెల్యేలు మృతి చెందడంతో ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

**జంగిల్ రాజ్ నుంచి బయటికి తెచ్చాం:షా**

బిహార్‌ను జంగిల్‌రాజ్ (ఆటవిక రాజ్యం) నుంచి తమ ఎన్డీయే ప్రభుత్వమే బయటపడేసిందని.. అభివృద్ధి, సుపరిపాలన మార్గం చూపిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. ఈసారి కూడా ప్రజలు అభివృద్ధికే ఓటేస్తారని పేర్కొన్నారు. బిహారీలు మరో సారి ఎన్డీయేను గెలిపిస్తారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోసం ఓటేయనున్నారని ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ పేర్కొన్నారు.

# సీజేఐపై బూటు విసరబోయిన లాయర్!

న్యూఢిల్లీ





సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కోర్టు హాలులో సోమవారం దిగ్భ్రాంతికర సంఘటన జరిగింది. 71 సంవత్సరాల వృద్ధ న్యాయవాది ఒకరు జస్టిస్ గవాయ్ బెంచ్ మీదకు బూటు విసరబోయారు. అయితే, పక్కనే ఉన్న భద్రతా సిబ్బంది విజయవంతంగా బూటు బెంచ్ వరకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సంఘటన జరిగినప్పుడు జస్టిస్ గవాయ్ చలించలేదు. "మీరు పట్టించుకోమాకండి. మేం పట్టించుకోం. ఇలాంటి సంఘటనలు నన్ను ప్రభావితం చేయలేవు. మీ పని కానివ్వండి" అని న్యాయవాదులను ఉద్దేశించి అన్నారు. ఉదయం 11.35కు జస్టిస్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాదులు అత్యవసర కేసులను ప్రస్తావిస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీలోని మయూర్ విహార్‌కు చెందిన న్యాయవాది రాకేశ్ కిశోర్ సుప్రీంకోర్టు బార్‌లో సభ్యుడు.

ప్రధాన న్యాయమూర్తి విచారణ జరుపుతున్న ఒకటో నంబరు కోర్టు హాలులో న్యాయవాద దుస్తుల్లో వచ్చారు. నేరుగా ఎడమ వైపు నుంచి ప్రధాన న్యాయమూర్తి వేదిక దగ్గరకు వచ్చారు. కిందకు వంగి తన బూటు తీశారు. దాంతోపాటు కొన్ని కాగితాలను రోల్ లాగా చుట్టి గవాయ్ బెంచ్ దిశగా విసిరేశారు. ఆ సమయంలో ఇద్దరు జడ్జిలు కుడివైపు తిరిగి న్యాయవాదులతో మాట్లాడుతున్నారు. అతను బూటు విసురుతుండగానే భద్రతా సిబ్బంది స్పందించి, అడ్డుకున్నారు. వెంటనే అతన్ని బయటకు తీసుకెళ్లారు. "సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు" అంటూ వృద్ధ న్యాయవాది నినాదాలు చేశారు. బూటుతో పాటు రోల్ చేసిన కాగితాలు కూడా విసరడంతో ఏం విసిరాడో కూడా అక్కడున్న వాళ్లకు కాసేపటి వరకు అర్థం కాలేదు. పోలీసులు సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సహకారంతో వివరాలు సేకరిస్తున్నారు. న్యాయవాది చర్య వెనుక అసలు ఉద్దేశం ఏమిటో తెలుసుకోవాల్సి ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, సదరు న్యాయవాదిపై ఎలాంటి కేసు పెట్టడానికి సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ అంగీకరించక పోవడంతో 3గంటల విచారణ తర్వాత పోలీసులు అతన్ని వదిలేశారు. ఆయన బూటును, ఆయన దగ్గర స్వాధీనం చేసుకున్న పత్రాలను కూడా తిరిగి ఇచ్చేశారు. రాకేశ్ కిశోర్ తెల్ల కాగితం మీద "ప్రతీ సనాతన వాదికి నా సందేశం. సనాతన ధర్మానికి అవమానం జరిగితే హిందుస్థాన్ సహించదు" అని రాసుకున్నారు.

**జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలపై కోపంతోనే..**

మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలోని జవారీ ఆలయంలో మొఘలుల కాలంలో ధ్వంసం చేసిన విష్ణుమూర్తి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలన్న పిటిషన్‌పై ఇటీవల జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యల మీద సదరు న్యాయవాది ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. అది వారసత్వ కట్టడం కావడంతో దానికి మార్పులు చేయడానికి అవకాశం లేదు. ఆ కేసు విచారణ సమయంలో పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే పట్టుబట్టడంతో మీరు పరమ భక్తులంటున్నారు కదా, మీరే విష్ణుమూర్తిని వేడుకోండి అని ఆగ్రహంతో జస్టిస్ గవాయ్ స్పందించారు. అది ప్రజాహిత వ్యాజ్యం కాదు పబ్లిసిటీ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అన్నారు. మర్నాడు సీజేఐ తన వ్యాఖ్యల మీద వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను సోషల్ మీడియా వక్రీకరించిందని, తాను అన్ని మతాలను గౌరవిస్తానని చెప్పారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సంఘటనపై మాట్లాడుతూ, "ప్రధాన న్యాయమూర్తి తనపై దాడి యత్నం మీద మానవత్వంతో స్పందించారు. దీన్ని న్యాయవ్యవస్థ బలహీనతగా భావించరాదు" అన్నారు. ఒక వ్యక్తి తుచ్ఛమైన ప్రచారం కోసం ఇలాంటి చర్యకు పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సీజేఐకి జెడ్ ప్లస్ భద్రత ఉంది. ప్రధాన న్యాయమూర్తి మీద చెప్పు విసరబోయిన న్యాయవాదిని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యత్వం నుంచి తాత్కాలికంగా తొలగించింది. తదుపరి నిర్ణయం తీసుకొనే వరకు ఆయన దేశంలో ఏ కోర్టులోనూ వాదనలు వినిపించే అవకాశం లేదు. గవాయ్‌పై దాడి యత్నాన్ని సుప్రీంకోర్టు అడ్వకేట్ ఆన్ రికార్డ్స్ సంఘం ఖండించింది. ఆయనపై సుప్రీంకోర్టు సుమోటో చర్యలు తీసుకోవాలని కోరింది. ఇది న్యాయవ్యవస్థపై, చట్టబద్ధ పాలనపై జరిగిన దాడిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభివర్ణించారు. జస్టిస్ గవాయ్‌పై దాడియత్నాన్ని ఖండించడానికి ఏ మాటలూ చాలవని కాంగ్రెస్ ముఖ్యనేత సోనియాగాంధీ అన్నారు. దేశ చరిత్రలో ఇది చీకటి రోజని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఘటనకు బీజేపీ బాధ్యత వహించాలని కేసీవేణుగోపాల్ అన్నారు. ఆటగాడికి ఒంటిమీద గీతపడ్డా ట్విట్టర్‌లో స్పందించే ప్రధానికి జస్టిస్ గవాయ్ మీద దాడి కనబడలేదా? అని పవన్ ఖేరా అడిగారు. మరోపక్క ప్రధాని నరేంద్ర మోదీ జస్టిస్ గవాయ్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. జస్టిస్ గవాయ్‌పై దాడి దేశంలోని ప్రతీ పౌరుడిని ఆగ్రహానికి గురి చేసిందన్నారు.

## శబరిమల 'స్వర్ణ కుంభకోణం': సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం



కొచ్చి: కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ బంగారు తాపడం పనుల్లో జరిగిన భారీ అక్రమాలపై కేరళ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ఏర్పాటు చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఆలయ ద్వారపాలకుల విగ్రహాల బంగారు తాపడంలో బంగారం బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కోర్టు  ఆగ్రహం వ్యక్తం చేసింది. 'స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది.ఈ కేసులో ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) కింద శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను బయటికి తీసుకురావాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వివాదానికి బలం చేకూర్చే ఒక కీలక అంశాన్ని హైకోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడికి పంపిన ఒక ఈ మెయిల్‌ను కోర్టు పరిశీలించింది. శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల బంగారు పనులు పూర్తయిన తర్వాత తన వద్ద కొంత అదనపు బంగారు పలకలు  మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో అభిప్రాయం కోరారు. ఈ ఈ మెయిల్  చూస్తుంటే పొట్టి వద్ద మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది.

# డీమార్ట్ జోరు.. దేశవ్యాప్తంగా 432 స్టోర్లతో రిటైల్‌లో దూకుడు!

భారతదేశంలో ప్రముఖ రిటైల్ స్టోర్ల చైన్ డీమార్ట్ మాతృ సంస్థ అవెన్యూ సూపర్ మార్ట్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో సంస్థ ఆదాయం గణనీయంగా పెరిగి, రిటైల్ రంగంలో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నట్లు స్పష్టం చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పోటీ ఉన్నప్పటికీ, డీమార్ట్ తన వ్యూహాత్మక విస్తరణతో అంచనాలను అందుకోగలిగింది. డీమార్ట్ కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం ఈ త్రైమాసికంలో రూ.16,219 కోట్లుగా నమోదైంది. ఇది గత ఏడాది ఇదే సమయానికి నమోదైన రూ.14,050 కోట్లతో పోలిస్తే సుమారు 15 శాతం అధికం. ఈ బలమైన వృద్ధి, డీమార్ట్ అందిస్తున్న విలువ-ఆధారిత షాపింగ్ అనుభవం పట్ల వినియోగదారుల నుంచి ఉన్న నిరంతర ఆదరణకు నిదర్శనం. నిత్యావసర సరుకుల నుంచి సాధారణ వస్తువుల వరకు నాణ్యమైన ఉత్పత్తులను తక్కువ ధరలకు అందించడంలో డీమార్ట్ విజయం సాధించింది. విస్తరణ పరంగా కూడా అవెన్యూ సూపర్ మార్ట్స్ తన దూకుడును కొనసాగిస్తోంది. 2025 సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా డీమార్ట్ స్టోర్ల సంఖ్య 432కు చేరింది. ఈ విస్తరణలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి దక్షిణ భారత రాష్ట్రాలతో పాటు ఉత్తరాదిలోని కీలక రాష్ట్రాలపై సంస్థ దృష్టి సారించింది. ఈ క్రమబద్ధమైన భౌగోళిక విస్తరణ వ్యూహం, సంస్థ ఆదాయ వృద్ధికి ముఖ్యంగా దోహదపడింది.




కొత్తగా ప్రారంభించిన స్టోర్లు స్థానికంగా బలమైన మార్కెట్‌ను ఏర్పరుచుకోవడంలో సఫలమయ్యాయి. మొత్తంగా, డీమార్ట్ యొక్క మాతృసంస్థ అవెన్యూ సూపర్ మార్ట్స్ యొక్క ఈ తాజా ఆర్థిక నివేదిక, దేశీయ రిటైల్ మార్కెట్‌లో సంస్థ యొక్క బలమైన పనితీరును, స్థిరమైన వృద్ధి సామర్థ్యాన్ని వెల్లడిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రాలకు తమ సేవలను విస్తరించడం, వినియోగదారులకు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా సంస్థ మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రగతి, రాబోయే త్రైమాసికాలపై అంచనాలను మరింత పెంచింది.

# బిజినెస్ వాయిస్

## ఎనిమిది నెలల్లో 5జీకి అప్‌గ్రేడ్ కానున్న బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) మరో ఆరు నుంచి ఎనిమిది నెలల్లో తన అన్ని 4జీ టవర్లను 5జీకి అప్‌గ్రేడ్ చేస్తుందని కేంద్ర టెలికమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ యొక్క నాల్గవ ఎడిషన్‌లో మాట్లాడిన ఆయన.. గత నెల ఆఖరి వారంలో 92,500 బీఎస్ఎన్ఎల్ 4జీ టవర్లు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరికరాలతో ఏర్పాటు అయ్యాయి. సాధారణంగా విదేశీ కంపెనీల నుంచి పరికరాలను కొనుగోలు చేయడం సులభమైన మార్గం. కానీ, స్వంతంగా 4జీ పరికరాలు, టెక్నాలజీ రూపొందించడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. అయినప్పటికీ కేవలం 22 నెలల వ్యవధిలోనే బీఎస్ఎన్ఎల్ స్వంత సాఫ్ట్‌వేర్, స్వంత రేడియో యాక్సెస్ నెట్‌వర్క్(ర్యాన్)లను అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. అక్టోబర్ 1తో బీఎస్ఎన్ఎల్ 25 ఏళ్ల టెలికాం సేవలను పూర్తి చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 5,000 కోట్ల నిర్వహణ లాభాలను సాధించింది. ఇది గతేడాది కంటే రెట్టింపు కంటే ఎక్కువ పెరిగింది. అంతేకాకుండా సబ్‌స్క్రైబర్ల సంఖ్య 8.7 కోట్ల నుంచి 9.1 కోట్లకు పెరిగిందని, దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 2.2 కోట్ల మందికి సేవలందిస్తోందని మంత్రి వివరించారు. రానున్న రోజుల్లో కృత్రిమ మేధస్సు(ఏఐ) ఉపయోగించడంలో ఉన్న రక్షణ, ఫైర్‌వాల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం డిజిటల్ కస్టమర్ల చార్టర్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## భారత సేవల ఎగుమతులకు ఏఐ బూస్టప్




భారతీయ సేవల ఎగుమతులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీ బూస్టప్‌గా పనిచేస్తోందని వరల్డ్ బ్యాంక్ దక్షిణాసియా చీఫ్ ఎకనమిస్ట్ ఫ్రాంజిస్కా ఓన్సోర్జ్ అన్నారు.మొత్తం సేవల ఎగుమతుల్లో కొంత అస్థిరత ఉన్నప్పటికీ 2022లో చాట్‌జీపీటీ వచ్చినప్పటి నుంచి భారత కంప్యూటర్ సేవల ఎగుమతులు 30 శాతం పెరిగాయి. దీని ద్వారా ఏఐ మొత్తం దేశ సేవల ఎగుమతులు పెరిగేందుకు కీలంగా మారుతోందని భారత్ స్పష్టమైన సంకేతాలను కలిగి ఉంది. ఇప్పటికే అనేక సేవా రంగాలు పనులను ఆటోమేట్ చేయడానికి, డేటాను ప్రాసెస్ చేయడం, రిమోట్ పనులకు ఏఐని ఉపయోగిస్తున్నాయి. దీనివల్ల ఎగుమతులను మరింత సమర్థవంతంగా, పోటీతత్వంతో చేయడానికి సహాయప డుతోంది. ముఖ్యంగా ఏఐతో పాటు తయారీ రంగాలు రాబోయే సంవత్సరాల్లో భారత్‌కు రెండు కీలకమైన పెట్టుబడి అవకాశాలుగా మారనున్నాయని ఫ్రాంజిస్కా పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు మందగించినప్పటికీ, ఇప్పటికీ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే వేగంగా పెరుగుతున్నాయి, కానీ నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) బలహీనపడటం ఆందోళన కలిగిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ తన మార్కెట్ యాక్సెస్‌ను పెంచేందుకు రానున్న రోజుల్లో వాణిజ్య అడ్డంకులను, టారిఫ్‌లను తగ్గించాలని కోరారు. అలాగే, భారత్‌లో తయారీ రంగం మునుపటి కంటే అత్యంత వేగంగా దూసుకెళ్తోంది. తక్కువ ఉత్పాదకత కలిగిన రంగాల నుంచి దేశ యువత మరింత ఉద్యోగాలను సృష్టించే అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

# దేశ జీడీపీ వృద్ధిలో మరింత కీలకంగా మారేందుకు ఎస్‌బీఐ కృషి

దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) దేశ వృద్ధిలో మరింత కీలకంగా మారేందుకు కృషి చేస్తోందని బ్యాంకు ఛైర్మన్ సీ ఎస్ శెట్టి చెప్పారు. దేశ స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో ప్రస్తుతం 20 శాతంగా ఉన్న ఎస్‌బీఐ ఆస్తుల పరిమాణాన్ని 2047 నాటికి 25 శాతానికి విస్తరించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. తాజాగా ఎన్‌పీసీఐ ఎండీ, సీఈఓ దిలీప్ అస్బెతో జరిగిన ఓ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్‌బీఐ తరచుగా భారత ఆర్థికవ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది. ఎందుకంటే బ్యాంకు డిపాజిట్లలో 33 శాతం, రుణాలలో 20 శాతం వాటా కలిగి ఉంది. గత రెండు దశాబ్దాలుగా ఎస్‌బీఐ ఆస్తుల పరిమాణం స్థిరంగా దేశ జీడీపీలో 20 శాతం ఉంది. ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యం సాధించే క్రమంలో దేశ వృద్ధికి మద్దతిచ్చేందుకు




సిద్ధంగా ఉంది. ఆస్తుల పరంగా భారత ఆర్థికవ్యవస్థలో నాలుగో వంతు వాటా ఉండే దిశగా పనిచేస్తున్నాం. అంతేకాకుండా ఆస్తుల పరిమాణంలో ప్రపంచంలో టాప్-10 బ్యాంకులలో ఒకటిగా ఎదగాలని భావిస్తున్నాం. ప్రస్తుతం టాప్-50లో ఉన్న ఏకైక భారతీయ బ్యాంకు ఎస్‌బీఐ అని సీ ఎస్ శెట్టి అన్నారు. 2024-25 నాటికి ఎస్‌బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం రూ. 66 లక్షల కోట్లకు పైనే ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్ సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ లాంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై దృష్టి పెట్టాలని సీ ఎస్ శెట్టి ప్రస్తావించారు. అనేక సంవత్సరాలుగా ఎస్‌బీఐ వివిధ పరిశ్రమలకు ఫైనాన్సింగ్ చేయడమే కాకుండా, వాటి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి కూడా ఎస్‌బీఐ మద్దతిస్తోంది. ఎస్‌బీఐలో అభివృద్ధి చెందుతున్న రంగాల ప్రాజెక్ట్ ఫైనాన్సింగ్ కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' అనే పరిశ్రమ సహకార లేదా సమన్వయ సంస్థను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ఇటువంటి అనేక కొత్త రంగాలు భారత ఆర్థిక వ్యవస్థకు దోహదపడతాయి. ఈ రంగాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎస్‌బీఐ సిద్ధంగా ఉంటుందని ఆయన వెల్లడించారు.

# పాక్‌పై రికార్డు విజయం.. ఆసీస్ దిగ్గజాన్ని అధిగమించిన టీమిండియా కెప్టెన్

మహిళల వన్డే వరల్డ్‌కప్ 2025లో భాగంగా పాకిస్తాన్‌తో నిన్న (అక్టోబర్ 5) జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి ఓ మోస్తరు స్కోర్‌కే (247) పరిమితమైనప్పటికీ.. ఆతర్వాత ఆ స్కోర్‌ను విజయవంతంగా కాపాడుకుంది. క్రాంతి గౌడ్ (10-3-20-3) అద్భుతమైన బౌలింగ్‌తో పాక్ పతనాన్ని శాశించింది. క్రాంతితో పాటు దీప్తి శర్మ (9-0-45-3), స్నేహ్ రాణా (8-0-38-2) కూడా సత్తా చాటడంతో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. పాక్ తరఫున సిద్రా అమీన్ (81) ఒంటరిపోరాటం చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. అంతకుముందు భారత ఇన్నింగ్స్ దయానా బేగ్ (10-1-69-4) ధాటికి తడబడింది. టాపార్డర్ మొత్తానికి మంచి ఆరంభాలు లభించినా, ఒక్కరు కూడా చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేకపోయారు. ఆఖర్లో రిచా ఘోష్ (20 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియాకు గౌరవప్రదమైన స్కోర్ అందించింది. ఈ గెలుపుతో భారత్ వన్డే ఫార్మాట్‌లో దాయాదిపై తమ రికార్డును (12-0) మరింత మెరుగుపర్చుకుంది. అలాగే వరల్డ్‌కప్ టోర్నీల్లోనూ పాక్‌పై ఆధిపత్యాన్ని (5-0) కొనసాగించింది. పహల్గాం? ఉగ్రదాడి తర్వాత భారత క్రికెట్ జట్లు పాక్‌ను వరుసగా నాలుగు ఆదివారాల్లో ఓడించాయి. దీనికి ముందు భారత పురుషుల జట్టు ఆసియా కప్‌లో పాక్‌ను వరుసగా మూడు ఆదివారాల్లో ఓడించి ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది. ఇదిలా ఉంటే, నిన్నటి గెలుపుతో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఓ




అరుదైన ఘనత సాధించింది. వన్డేల్లో ఆమె ప్లేయర్‌గా 90వ విజయాన్ని నమోదు చేసి, మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయాలు సాధించిన ప్లేయర్ల జాబితాలో ఏడో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో ఆసీస్ దిగ్గజ ప్లేయర్, ఆ జట్టు మాజీ కెప్టెన్, రెండు సార్లు వన్డే ప్రపంచకప్ విన్నర్ మెగ్ లాన్నింగ్‌ను అధిగమిం చింది. లాన్నింగ్ తన కెరీర్‌లో ప్లేయర్‌గా 89 విజయాలు సాధించగా.. హర్మన్ నిన్నటి మ్యాచ్‌తో ఆమెను దాటేసింది. ఈ జాబితాలో భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ అగ్రస్థానంలో ఉంది. మిథాలీ తన వన్డే కెరీర్‌లో 129 విజయాలు సాధించింది.

**మహిళల వన్డేల్లో అత్యధిక విజయాలు సాధించిన ప్లేయర్లు**

మిథాలీ రాజ్- 129
ఎల్లిస్ పెర్రీ- 125
అలైస్సా హీలీ- 103
బెలిండ క్లార్క్- 94
కేట్ సీవర్ బ్రంట్- 93
కేట్ ఫిజ్‌ప్యాట్రిక్- 91
హర్మన్‌ప్రీత్ కౌర్- 90
మెగ్ లాన్నింగ్- 89

## గిల్‌కు ఒకేసారి ఇన్ని బాధ్యతలా?
## ప్రయోగం బెడిసికొట్టొచ్చు: భారత మాజీ క్రికెటర్



ఇంటర్నెట్ డెస్క్: రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్‌ను ఇటీవల టీమ్ ఇండియా వన్డే జట్టు కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదే టెస్టు పగ్గాలు అందుకున్న గిల్.. ఇటీవల టీ20ల్లో వైస్ కెప్టెన్ అయ్యాడు. ఇప్పుడు వన్డే బాధ్యతలూ అప్పగించారు. ఉన్నట్టుండి శుభ్‌మన్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడాన్ని భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ తప్పుబట్టాడు. ఈ క్రమంలో భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, కమిటీ నిర్ణయాలపై కీలక వ్యాఖ్యలు చేశాడు. "శుభ్‌మన్‌ను వన్డే కెప్టెన్ చేస్తారనే ముందే ఊహించాను. కానీ 2027 ప్రపంచ కప్ తర్వాత ఇది జరుగుతుందనుకున్నాను. రోహిత్ శర్మ ఇప్పటికీ బాగా ఆడుతున్నాడు. ఫిట్‌నెస్ కాపాడుకున్నాడు. 2027 ప్రపంచ కప్‌లో రోహిత్ ఆడే ఛాన్స్ ఉంది. కానీ అతనిని కెప్టెన్సీ నుంచి తప్పించి గిల్‌కి అప్పగించారు. ఇక సూర్య కుమార్ యాదవ్ వైదొలిగిన తర్వాత టీ20 కెప్టెన్సీ కూడా శుభ్‌మన్‌కే ఇస్తారు. ఇలా గిల్‌కు తక్కువ సమయంలో చాలా బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఈ ప్రయత్నం బెడిసికొట్టే ఛాన్స్ ఉంది. గిల్‌పై అధిక భారం మోపడం సరికాదు. ఒక ఆటగాడు ఎప్పుడూ కెప్టెన్సీ కావాలని అడగడు. గిల్ కూడా ఇప్పుడే వన్డే కెప్టెన్ కావాలని కోరుకొని ఉండడు. కానీ వన్డే కెప్టెన్సీ తీసుకోవాలని అజిత్ అగార్కర్, సెలక్షన్ కమిటీ కలసి గిల్‌పై ఒత్తిడి తెచ్చి ఉండొచ్చు" అని మహ్మద్ కైఫ్ అన్నాడు. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య మూడు వన్డేల సిరీస్ మొదలవనుంది. ఈ సిరీస్‌తోనే గిల్ వన్డే కెప్టెన్ పగ్గాలు స్వీకరిస్తాడు.

# క్రీడా వాయిస్

## పాకిస్తాన్ క్రికెటర్‌కు భారీ షాకిచ్చిన ఐసీసీ




పాకిస్తాన్ మహిళా క్రికెటర్ సిద్రా ఆమిన్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి భారీ షాకిచ్చింది. భారత్‌తో మ్యాచ్ సందర్భంగా ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినం దుకు గానూ ఆమెను మందలించింది. అదే విధంగా.. ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా సిద్రా ఖాతాలో జమ చేసింది. అసలేం జరిగిందంటే... ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్-2025 టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తుండగా.. పాకిస్తాన్ ఆడే మ్యాచ్‌లు మాత్రం తటస్థ వేదికైన శ్రీలంకలో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దాయాదులు భారత్- పాక్ మధ్య ఆదివారం (అక్టోబరు 5) కొలంబో వేదికగా తలపడ్డాయి.

భారత్ 247 పరుగులకు ఆలౌట్

ఆర్.ప్రేమదాస స్టేడియంలో అనుకోని విధంగా టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు ప్రతికా రావల్ (31), స్మృతి మంధాన (23) ఫర్వాలేదనిపించగా.. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ 46 పరుగులతో రాణించింది. మిగతా వారిలో జెమీమా రోడ్రిగెస్ (32), దీప్తి శర్మ (25), రిచా ఘోష్ (35 నాటౌట్) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో డయానా బేగ్ నాలుగు వికెట్లు దక్కించుకోగా.. కెప్టెన్ ఫాతిమా సనా షేక్, సైదా ఇక్బాల్ చెరో రెండు, రమీన్ షమీమ్, నష్రా సంధూ ఒక్కో వికెట్ వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

**బౌలర్ల విజృంభణ**

ఇక లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్‌కు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. ఓపెనర్లు మునీబా అలీ (2), సదాఫ్ షమాస్ (6) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వాళ్లు కూడా ఎక్కువ సేపు నిలవలేకపోయారు.

సిద్రా ఆమిన్ హాఫ్ సెంచరీ

ఐదో నంబర్‌లో ఆడిన నటాలియా పర్వేజ్ 33 పరుగులతో ఫర్వాలేదనిపించగా.. వన్‌డౌన్ బ్యాటర్ సిద్రా ఆమిన్ ఒంటరి పోరాటం చేసింది. 106 బంతులు ఎదుర్కొని తొమ్మిది ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 81 పరుగులు చేసింది. అయితే, పాక్ ఇన్నింగ్స్ 40వ ఓవర్ ఐదో బంతికి స్నేహ్ రాణా బౌలింగ్‌లో హర్మన్‌ప్రీత్‌కు క్యాచ్ ఇవ్వడంతో సిద్రా ఇన్నింగ్స్‌కు తెరపడింది. అప్పటికే పాక్ ఓటమి దాదాపు ఖరారు కాగా.. సిద్రా తన బ్యాట్‌ను నేలకేసి కొట్టి అసహనం వ్యక్తం చేసింది. ఈ చర్యను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ.. ప్రవర్తనా నియమావళిని ఉ?ల్లంఘించినందుకు గానూ ఆమెకు శిక్ష విధించింది. ఈ మేరకు.. "ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. అంతర్జాతీయ మ్యాచ్‌లో క్రికెట్ పరికరాలు, దుస్తులు లేదంటే గ్రౌండ్ ఎక్విప్‌మెంట్, ఫిట్టింగ్స్ వంటి వాటికి నష్టం కలిగించేలా వ్యవహరించడం నేరం. సిద్రా ఈ నిబంధనను ఉల్లంఘించింది.



# బ్లాక్ డ్రెస్సులో జాన్వీ కపూర్ గ్లామర్ షో

ముంబై: జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ లుక్స్‌తో స్టన్ చేస్తోంది. జాన్ గల్లియానో బ్లాక్ కలర్ డ్రెస్సులో జిగేల్మంది ఆ బ్యూటీ. 1986 ఫాలన్ ఏంజిల్స్ కలెక్షన్‌కు చెందిన డ్రెస్సింగ్‌ను జాన్వీ ధరించింది. ఫ్రాన్స్ ఉద్యమ కాలంతో 1986 కలెక్షన్‌కు లింకు ఉన్నది. ప్రాచీన గ్రీకు, రోమన్స్‌కు చెందిన సాధారణ స్టయిల్‌లో డ్రెస్సు ఉంటుంది. గల్లియానో డిజైన్‌లో చాలా లైటర్ ఫ్యాబ్రిక్స్ ఉంటాయి. బ్లాక్ చార్‌కోల్ షేడ్‌లో ఉన్న సీజర్ ప్లీట్ డ్రెస్సును జాన్వీ వేసుకున్నది. ఆ ఔట్‌ఫిట్‌కు స్కాలోప్ నెక్‌లైన్ ఉంది. లాంగ్ స్లీవ్స్, కర్వ్ పౌచ్ ప్యాకెట్లు కూడా ఉన్నాయి. ఇక షర్ట్‌కు కూడా క్రాసోవర్ సీజర్ కట్టింగ్‌తో డిజైన్ ఉంది. రియా కపూర్ ఈ డ్రెస్సును స్టయిల్ చేసింది. ఈ ఔట్‌ఫిట్‌కు తగినట్లు హై హీల్స్ వేసుకుంది జాన్వీ. క్లచ్ అండ్ డార్క్ సన్‌గ్లాసెస్ కూడా పెట్టుకుంది ఆ క్యూటీ.



# మాస్ ఇమేజ్ కోసం ట్రై చేస్తున్న నాగ శౌర్య

## టీజర్‌తో పెరిగిన అంచనాలు

టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. టీజర్ నిడివి తక్కువగా ఉన్నా అందులో చూపించిన విజువల్స్, డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. "బ్యాడ్ బాయ్ అనుకుంటే.. స్మార్ట్ బాయ్ లా ఉన్నావ్!" అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో నాగశౌర్య ఎనర్జిటిక్ మాస్ అవతారాన్ని ప్రదర్శించాడు. ఇప్పటి వరకు నాగశౌర్య చేసిన సాఫ్ట్ బాయ్ ఇమేజ్‌కు భిన్నంగా, ఈసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. టీజర్‌లో సాయి కుమార్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో, పూర్ణ సీరియస్ లుక్‌తో కనిపిస్తూ కథకు బలమైన బేక్‌డ్రాప్ ఉందని సూచిస్తున్నారు. ఈ మూవీ యాక్షన్, ఎమోషన్ మిక్స్‌తో వినోదాత్మకంగా ఉండబోతోందని టీజర్ చెప్పకనే చెబుతోంది.ప్రముఖ సంగీత దర్శకుడు హరీష్ జైరాజ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్స్ టీజర్ టోన్‌ను మరింత షార్ప్‌గా మలిచాయి. ఈ చిత్రానికి రామ్ దేసిన దర్శకత్వం వహిస్తున్నారు. విధి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుపుతున్న ఈ చిత్రం, ఆ బ్యానర్ నుంచి వస్తున్న తొలి సినిమా కావడం విశేషం. నాగశౌర్య ఈ సినిమా ద్వారా తన కెరీర్‌లో మరో మాస్ హిట్‌ను నమోదు చేయనున్నాడా? అనే విషయంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. టీజర్ చూస్తే మాత్రం మంచి మాస్, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సినిమా అనిపిస్తోంది. 'బ్యాడ్ బాయ్ కార్తీక్' త్వరలో విడుదల కానుంది. మరి సినిమా ఎంత వరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్ ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రూపొందిన ఈ చిత్రానికి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# నాలుగేళ్ల తర్వాత ఫీల్డ్‌లోకి దిగుతున్న రోషన్

టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం డైరెక్ట్ చేస్తున్న మూవీ 'ఛాంపియన్' సుమారు నాలుగేళ్ల తర్వాత రోషన్ మళ్లీ వెండితెరపైకి రానున్నాడు. ఈ క్రమంలో ఛాంపియన్ విడుదల పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నాయి. స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమాపై రోషన్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. సుమారు 50కి పైగా కథలను రిజెక్ట్ చేసి ఫైనల్‌గా ఈ స్టోరీని ఆయన ఎంపిక చేసుకున్నాడు. ఆపై ఈ చిత్రాన్ని స్వప్న దత్ నిర్మిస్తుండంతో అంచనాలు బాగానే ఉన్నాయి. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కిన ఛాంపియన్ సినిమాను క్రిస్టమస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ?ప్రకటించారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ నెటిజన్లను కూడా మెప్పించింది. ఇందులో రోషన్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ కోసం రోషన్ మేకోవర్ చాలా కొత్తగా ఉండటంతో ఈసారి భారీ హిట్ కొడతాడని నెటిజన్లు కూడా అభిప్రాయం చెందుతున్నారు.






# 'కానిస్టేబుల్' సెన్సార్ పూర్తి.. స్పెషల్ సాంగ్ రిలీజ్



వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. అక్టోబరు 10న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే సెన్సార్ పూర్తయింది. సర్టిఫికెట్ వచ్చింది. ఈ చిత్రం తన కెరీర్‌కు మరో మలుపు అవుతుందని హీరో వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ.. సెన్సార్ పూర్తి కావడం, ట్రైలర్ కి వస్తున్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఇందులోని ఓ మంచి ఐటమ్ సాంగ్‌ని దసరా సందర్భంగా విడుదల చేశాం. దానికి కూడా మంచి స్పందన రావడం ఆనందంగా ఉంది అని అన్నారు.

# 'కాంతార' దెబ్బతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించిన బిగ్ సినిమా




దసరా సందర్భంగా విడుదలైన కాంతార సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతుంది. ఈ క్రమంలో బాలీవుడ్ థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. దీంతో జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ హిందీ సినిమా 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' సరికొత్త ప్లాన్ వేసింది. కాంతారను తట్టుకునేందుకు మేకర్స్‌కు మరోదారి లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంతారతో పోటీ తట్టుకోవడం కష్టమని భావించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి చిత్ర యూనిట్ ఇప్పుడు వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించింది. ఈ క్రమంలో నిర్మాతలు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ ద్వారా ప్రకటించారు. ప్రేమికులకు ఈ సీజన్‌లోన గొప్ప ఆఫర్ అంటూ తెలిపారు. టిక్కెట్లు బుక్ చేసేటప్పుడు వినియోగదారులు ఆఫర్‌ను పొందడానికి %ూూఖుఖ% కోడ్‌ను ఉపయోగించాలని సూచించారు. సన్నీ సంస్కారి కి తులసి కుమారి చిత్రం కూడా అక్టోబర్ 2న విడుదలైంది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 30 నెట్ కలెక్షన్లు సాధించింది. కాంతార చిత్రానికి క్రేజ్ పెరగడంతో ఈ మూవీ కలెక్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపింది. దీంతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలుస్తుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com